మీరే చదువరి..
క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి..
ప్రపంచవ్యాప్త వార్తలు చదవండి...

PRGI REGD NO: TGTEL/25/A1385

# నేటి ఈవార్తలు

NETI EVARTHALU దినపత్రిక

www.evarthalu.com

Circulated to Telangana
Published from Jagitial

మీరే విలేకరి..
క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి..
మీ ప్రాంతంలోని వార్తలు పంపండి..

ఆదివారం SUNDAY 26-7-2026 | జగిత్యాల JAGITIAL | పేజీలు: 12 PAGES:12 | వెల రూ.2.00 PRICE: 2.00
సంపుటి: 2 Volume:2 || సంచిక: 27 Issue: 27

26 జూలై 2026 - ఆదివారం శ్రీ పరాభవ నామ సంవత్సరం దక్షిణాయనం - గ్రీష్మ ఋతువు ఆషాడ మాసం - శుక్లపక్షం సూర్యోదయం - తె. 5:57 సూర్యాస్తమయం - సా. 6:47 తిథి ద్వాదశి మ. 1:57 వరకు తరువాత త్రయోదశి సంస్కృత వారం భాను వాసరః నక్షత్రం జ్యేష్ఠ ఉ. 7:27 వరకు తరువాత మూల యోగం ఇంద్ర రా. 9:54 వరకు కరణం భాలవ మ. 1:57 వరకు కౌలవ తె. 3:07ం వరకు వర్జ్యం సా. 4:32 నుండి సా. 6:20 వరకు దుర్ముహూర్తం సా. 5:04 నుండి సా. 5:56 వరకు రాహుకాలం సా. 5:11 నుండి సా. 6:47 వరకు యమగండం మ. 12:22 నుండి మ. 1:58 వరకు గుళికాకాలం మ. 3:35 నుండి సా. 5:11 వరకు బ్రహ్మముహూర్తం తె. 4:21 నుండి తె. 5:09 వరకు అమృత ఘడియలు తె. 3:22 నుండి తె. 5:10 వరకు అభిజిత్ ముహూర్తం ఉ. 11:56 నుండి మ. 12:48 వరకు గమనిక: "ం" అనగా మరుసటి రోజున





## ప్రహ్లాద్ జోషికి విద్యాశాఖ

ప్రధాన్ రాజీనామా ఆమోదం



# జయహో జెన్ జీ

Dharmendra Pradhan Resigns

## కేంద్రమంత్రి పదవికి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా

### నీట్ ఆందోళనతో దిగివచ్చిన ప్రధాన్

కాక్రోచ్ ఉద్యమాన్ని హైజాక్ చేసే యత్నాలు?

దేశ వ్యతిరేక శక్తులకు అవకాశం ఇవ్వరాదనే నిర్ణయం

న్యూఢిల్లీ,జూలై25: నీట్ పేపర్ లీక్ వ్యవహారంలో కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారు. శనివారం ఆయన తన రాజీనామా లేఖను ప్రధాని నరేంద్రమోడీకి పంపారు. యువత, కాక్రోచ్ జనతా పార్టీ(సీజేపీ) నిరసనలకు కేంద్ర మంత్రి దిగొచ్చారు. ఈ విషయాన్ని ఆయన ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. తన రాజీనామా లేఖలో ఆయన మాట్లాడుతూ.. తరువాయి 2 వ పేజీలో...

"గత 10 రోజులుగా జరిగిన పరిణామాలు కలిచివేశాయని, ఇది నా వ్యక్తిగత ప్రతిష్టకు సంబంధించిన విషయం కాదని స్పష్టం చేసింది. జంతర్ మంతర్‌తో పాటు దేశవ్యాప్తంగా నెలకొన్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని, దేశవ్యతిరేక శక్తులు దీనిని ఉపయోగించుకోకుండా ఉండేందుకు, జాతీయ ఐక్యత కాపాడేందుకు, విద్యార్థుల భవిష్యత్తు న్యాయపరమైన చిక్కుల్లో పడకుండా ఉండేందుకు, వారు చదువులపై దృష్టి సారించేలా చేయడానే ఉద్దేశంతోనే ప్రధాన మంత్రికి రాజీనామా లేఖ సమర్పించినట్లు వెల్లడించారు.

## జంతర్ మంతర్ ఆందోళనకు ముగింపు

కేంద్రమంత్రులతో సిజెపి ప్రతిధుల చర్చలు ఫలప్రదం

విద్యార్థులపై దేశవ్యాప్త కేసుల ఎత్తివేతకు అంగీకారం

భవిష్యత్‌లో కేసులతో విద్యార్థులను వేధించమని హామీ

ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలకు కోటి డిమాండ్



## ఇది ముమ్మాటికీ విద్యార్థుల విజయం

గాంధీ నుంచే తాముశాంతిని నేర్చుకున్నాం

ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై అభిజిత్ దీప్కే

## ధర్మేంద్ర రాజీనామాపై వాంగ్‌చుక్ హర్షం

2



### బంగారం-వెండి ధరలు

బంగారం-వెండి ధరలు (హైదరాబాద్‌లో)

| | |
|---|---|
| (గ్రాము-24 క్యారెట్స్): | రూ.14,651 |
| వెండి (కిలో): | రూ.2,45,000 |
| ప్లాటినం (గ్రాము): | రూ.5,137 |




## చట్టసభల వయోపరిమితి 21 ఏళ్లకు తగ్గించాలి

అప్పడే యువతకు రాజకీయ అవకాశాలు వస్తాయి

తెలంగాణ అసెంబ్లీలో ఈ మేరకు తీర్మానం చేస్తాం

కాంగ్రెస్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొన్న సిఎం

హైదరాబాద్,జూలై25: చట్టసభలకు పోటీ చేసే వయసును 21 ఏళ్లకు తగ్గించాలని సీఎం రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు తెలంగాణ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపుతామన్నారు. యువత రాజకీయాల్లోకి రావాలని, అప్పుడే నీతిమంతమైన రాజకీయాలు సాగుతాయని అన్నారు. దేశంలో అధికారంలో తరువాయి 2 వ పేజీలో...



## హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగం బలంగా ఉంది

మందగమన ప్రచారం అవాస్తవం: పొంగులేటి

హైదరాబాద్, జూలై 25: హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ రంగం కుప్పకూలిందంటూ జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని, ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు కొందరు "గోబెల్స్ ప్రచారం" చేస్తున్నారని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార ఁ ప్రజాసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, స్టాంపులు, తరువాయి 2 వ పేజీలో...



మహారాష్ట్ర టీఈటీ పేపర్ లీక్ కేసులో

## ప్రధాన సూత్రధారి బీహార్‌లో అరెస్ట్

బిజేంద్రను అదుపులోకి తీసుకున్న పోలీసులు

నిందితుడితో పాటు అతడి అనుచరుడి అరెస్ట్

కేసులో 14కు చేరిన అరెస్టుల సంఖ్య

ముంబై, జులై 25: మహారాష్ట్ర ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టీఈటీ) ప్రశ్నాపత్రం లీక్ కేసులో గత కొన్ని నెలలుగా పోలీసుల కళ్లగప్పి పరారీలో తిరుగుతున్న ప్రధాన సూత్రధారి ఎట్టకేలకు చిక్కాడు. ఈ కేసులో ప్రధాన నిందితుడైన బిజేంద్ర గుప్తా బీహార్‌లో తలదాచుకున్నట్లు విశ్వసనీయ సమాచారం అందుకున్న మహారాష్ట్ర పోలీసులు తక్షణమే అక్కడకు చేరుకుని వ్యూహాత్మకంగా దాడి చేసి అతడిని అదుపులోకి తీసుకున్నారు. చాలా కాలంగా -2 వ పేజీలో...

### విశ్వవాణి




## గూగుల్‌కు రూ.8,200 కోట్ల ఫైన్

లండన్: టెక్ దిగ్గజం ఆల్ఫాబెట్ అనుబంధ సంస్థ గూగుల్‌కు యూరోపియన్ యూనియన్ (ఈయూ) భారీ షాక్ ఇచ్చింది. డిజిటల్ మార్కెట్స్ యాక్ట్ (డీఎంఏ) నిబంధనలను ఉల్లంఘించినందుకు ఏకంగా 890 మిలియన్ యూరోల (సుమారు రూ. 8,200 కోట్లకు పైగా) జరిమానా విధిస్తూ నిర్ణయం తీసుకుంది. టెక్ కంపెనీల ఆధిపత్యాన్ని అరికట్టే లక్ష్యంతో తీసుకొచ్చిన ఈ నూతన చట్టం కింద గూగుల్‌పై చర్యలు తీసుకోవడం ఇదే తొలిసారి.

## ఎఐతో ఉన్న భయాలు తొలగించాలి

ఎఐప ఉన్న అపోహలు తొలగిస్తేనే భవిష్యత్

మైక్రోసాఫ్ట్ సీఈఓ సత్యనాదెళ్ల కీలక వ్యాఖ్యలు



న్యూయార్క్,జూలై25: ప్రపంచమంతా ఏఐ నామస్మరణ వినిపిస్తున్న నేపథ్యంలో మైక్రోసాఫ్ట్ సీఈఓ సత్యనాదెళ్ల కీలక వ్యాఖ్యలు చేశారు. ఐటీ రంగంలో మానవ ఉద్యోగాలను భర్తీ చేస్తుందనే నిరంతర భయాల కారణంగా ప్రజలు ఏఐ రంగంపై విశ్వాసం కోల్పోతున్నారని పేర్కొన్నారు. వారి విశ్వాసాన్ని తరువాయి 2 వ పేజీలో..



## రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు అరుదైన గౌరవం

రొమేనియా విశ్వవిద్యాలయం నుంచి గౌరవ డాక్టరేట్ ప్రదానం

విద్య, పరిశోధన రంగాల్లో సహకారాన్ని మరింత బలోపేతం చేయాలి: రాష్ట్రపతి




## హెచ్-1బీ వీసాలపై ట్రంప్ యంత్రాంగం అక్కసు

మూడేళ్ల పాటలు వీసాలు నిలిపివేసే బిల్లుకు ప్రతిపాదన

సెనెట్‌లో ప్రవేశపెట్టిన బిల్లు పెట్టిన రిపబ్లికన్ పార్టీ సభ్యుడు టిమ్ షీహీ

# రాశి ఫలాలు



26.7.2026

**మేషం :** ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తే ఆశించిన విజయాలు సొంతం అవుతాయి. వృత్తి, ఉద్యోగ రంగాల్లో కొత్త అవకాశాలు లభిస్తాయి. ఉన్నతాధికారుల నుంచి ప్రశంసలు అందుకుంటారు. మీ పట్ల గౌరవం పెరుగుతుంది. మీ ప్రతిష్ఠ, ప్రభావం మరింత వృద్ధి చెందుతాయి. గణనాయకాష్టకం పఠించడం శ్రేయస్కరం.

**వృషభం :** ఉద్యోగ, వ్యాపార రంగాల్లో అనుకూల పరిస్థితులు ఏర్పడతాయి. ఉత్సాహంతో ప్రారంభించిన పనులు విజయవంతంగా పూర్తవుతాయి. స్నేహితులు, బంధువులతో ఆనందంగా గడుపుతారు. ఒక శుభవార్త మనసుకు ఉత్సాహాన్ని కలిగిస్తుంది. శ్రీఆంజనేయ స్వామి ఆరాధన శుభప్రదం.

**మిథునం :** ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగి అనుకున్న లక్ష్యాలను చేరుకుంటారు. అవసరమైన సమయంలో తగిన సహకారం లభిస్తుంది. బంధుమిత్రులతో అనుబంధం మరింత బలపడుతుంది. ప్రారంభించిన పనుల్లో సంతృప్తికరమైన ఫలితాలు పొందుతారు. ఇష్టదైవ ఆరాధన శుభప్రదం.

**కర్కాటకం :** కొన్ని ఆటంకాలు ఎదురైనప్పటికీ ధైర్యం, పట్టుదలతో వాటిని అధిగమిస్తారు. ప్రతికూల పరిస్థితులు క్రమేణా మీకు అనుకూలంగా మారుతాయి. బంధాలను మరింత బలోపేతం చేసుకునే అవకాశం లభిస్తుంది. మాటల్లో సంయమనం పాటించడం మేలు చేస్తుంది. శ్రీలక్ష్మీ స్తోత్రం పఠించడం మంగళప్రదం.

**సింహం :** మిశ్రమ పరిస్థితులు ఎదురైనప్పటికీ సమయోచితంగా వ్యవహరిస్తే మంచి ఫలితాలు పొందుతారు. పనిభారం పెరిగే అవకాశం ఉన్నందున విశ్రాంతికి కూడా ప్రాధాన్యం ఇవ్వాలి. కుటుంబ సభ్యుల సూచనలు ఉపయోగపడతాయి. అనవసర విభేదాలకు దూరంగా ఉండండి. దుర్గాదేవి ధ్యానం శాంతిని ప్రసాదిస్తుంది.

**కన్య :** పెద్దల ఆశీర్వాదం, సహకారం లభిస్తుంది. కొన్ని ఆటంకాలు ఎదురైనప్పటికీ పట్టుదలతో ముందుకు సాగి విజయం సాధిస్తారు. ఖర్చుల విషయంలో మితవ్యయం పాటించడం మంచిది. చిన్నచిన్న విషయాలను మనసుకు తీసుకోకుండా ప్రశాంతంగా ఉండాలి. హనుమాన్ చాలీసా పఠించడం శ్రేయస్కరం.

**తుల :** అదృష్టం మీకు అనేక విధాలుగా కలిసి వస్తుంది. కృషికి తగిన గుర్తింపు, ప్రశంసలు లభిస్తాయి. ధైర్యంగా తీసుకునే నిర్ణయాలు విజయానికి దారితీస్తాయి. మీ ప్రతిభకు అందరి నుంచి ప్రశంసలు లభిస్తాయి. శివారాధన మంగళప్రదం.

**వృశ్చికం :** పట్టుదలతో ప్రారంభించిన పనులు విజయవంతంగా పూర్తవుతాయి. శుభకార్యక్రమాల్లో పాల్గొని ఆనందాన్ని పొందుతారు. కుటుంబంలో చిన్నచిన్న భేదాభిప్రాయాలు వచ్చినప్పటికీ సహనంతో వాటిని పరిష్కరించగలుగుతారు. దక్షిణామూర్తి స్తోత్రం పఠించడం శుభప్రదం.

**ధనుస్సు :** శుభఫలితాలు అందించే సమయం. మీ తెలివితేటలు, చాతుర్యం అందరినీ ఆకట్టుకుంటాయి. కుటుంబాభివృద్ధికి సంబంధించిన ఆనందకరమైన వార్త వింటారు. ఉత్సాహంగా, ఆత్మవిశ్వాసంతో కార్యక్రమాలను పూర్తి చేస్తారు. ఇష్టదైవ ఆరాధన శ్రేయస్సును ప్రసాదిస్తుంది.

**మకరం :** అవసరమైన సమయంలో సహాయం అందుతుంది. బంధుమిత్రుల సూచనలను గౌరవిస్తే ప్రయోజనం పొందుతారు. ప్రణాళికాబద్ధంగా ఖర్చులు చేస్తే ఆర్థికంగా స్థిరత్వం ఉంటుంది. పనుల మధ్య విశ్రాంతికి సమయం కేటాయించడం మంచిది. శివారాధన శాంతిని ప్రసాదిస్తుంది.

**కుంభం :** పట్టుదలతో ప్రారంభించిన పనులు పూర్తవుతాయి. మీ బుద్ధిబలం, సమయస్ఫూర్తి మంచి ఫలితాలను అందిస్తాయి. చిన్నచిన్న సమస్యలు ఎదురైనప్పటికీ వాటిని సులభంగా పరిష్కరించగలుగుతారు. కొత్త అవకాశాలు మీకు అనుకూలంగా మారుతాయి. శని శ్లోకం పఠించడం మంగళప్రదం.

**మీనం :** అనుకూల పరిస్థితులు ఏర్పడి మనఃశ్శాంతి, సంతోషం లభిస్తాయి. వృత్తి, వ్యాపార రంగాల్లో లాభదాయకమైన అవకాశాలు కనిపిస్తాయి. కుటుంబ సభ్యులతో ఆనందంగా సమయం గడుపుతారు. ప్రారంభించిన పనులు సానుకూలంగా పూర్తవుతాయి. గణపతి ఆరాధన శుభఫలితాలను అందిస్తుంది.

# వయోపరిమితి 21 ఏళ్లకు తగ్గించాలి

మొదటి పేజీ తరువాయి

వారు భాగస్వాములు కావాల్సి ఉందన్నారు. నీట్ పశ్నపత్రాల లీకేజీకి వ్యతిరేకంగా దిల్లీలో ఆందోళన చేపట్టిన విద్యార్థులపై జరిగిన దాడిని నిరసిస్తూ హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్డులో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ నేతృత్వంలో పీపుల్స్ ప్లాజా నుంచి ఇందిరాగాంధీ విగ్రహం వరకు ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. కొన్ని దేశాల్లో అమల్లో ఉన్న విధంగా భారత్‌లోనూ 21 ఏళ్లకే ఎంపీలు, ఎమ్మెల్యేలుగా పోటీ చేసే అవకాశం రావాలన్నారు. రాహుల్ ప్రధాని అయితే.. చట్ట సభలకు పోటీ చేసే వయసు 21 ఏళ్లకు తగ్గుతుందన్నారు. దేశంలో 30శాతం ఉన్న యువత చట్టసభలకు వెళ్లాలని ఆకాంక్షించారు. విద్యార్థుల పోరాటం ఫలితంగానే కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. విద్యార్థులపై నమోదైన కేసులను వెంటనే తొలగించాలని, వారి విజయాన్ని కాంగ్రెస్ ఖాతాలో వేసుకోబోమని స్పష్టం చేశారు. విద్యార్థులపై పెట్టిన కేసులను వెంటనే తొలగించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం పార్లమెంట్‌లో కాంగ్రెస్ ఎంపీలంతా ఇదే నినాదాన్ని వినిపించాలని సూచించారు. విద్యార్థుల పోరాటం వల్లే కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేశారని, ఇది యువత సాధించిన విజయమని అన్నారు. విద్యార్థుల మోహాల్లో కనిపిస్తున్న ఆనందమే అసలైన విజయమని సీఎం రేవంత్ పేర్కొన్నారు. చప్పన్ ఇంచ్ ఛాతీ అంటూ గొప్పలు చెప్పుకునే నాయకత్వం.. దేశ యువత ముందు ఓడిపోయిందని విమర్శించారు. అయితే విద్యార్థులపై నమోదైన కేసులు ఇంకా తొలగించలేదని, వెంటనే వాటిని ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. నీట్ కారణంగా ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల కుటుంబాలను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పరామర్శించలేదని ఆరోపించారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించే వరకూ వారి తరఫున కాంగ్రెస్ పోరాటం కొనసాగిస్తుందని సీఎం స్పష్టం చేశారు.

### మహారాష్ట్ర టీఈటీ పేపర్ లీక్ కేసులో

# ప్రధాన సూత్రధారి బీహార్‌లో అరెస్ట్

మొదటి పేజీ తరువాయి

పోలీసుల నుంచి తప్పించుకు తిరుగుతున్న ఈ ముఠా నాయకుడి అరెస్ట్‌తో ఈ కేసు దర్యాప్తులో కీలక పురోగతి లభించినట్లయింది. ఈ ప్రత్యేక ఆపరేషన్‌లో భాగంగా బిజేంద్ర గుప్తా మాత్రమే కాకుండా, ఈ లీకేజీ వ్యవహారంలో అతడికి సహకరించిన ముఖ్య అనుచరుడిని కూడా పోలీసులు విజయవంతంగా బంధించారు. అరెస్టు చేసిన నిందితులను స్థానిక కోర్టులో ప్రవేశపెట్టి ట్రాన్సిట్ రిమాండ్‌పై మహారాష్ట్రకు తరలించేందుకు అధికారులు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. మహారాష్ట్రకు తీసుకువచ్చిన తర్వాత, టీఈటీ పేపర్ లీక్ నెట్‌వర్క్ వ్యాప్తి ఎంతవరకు ఉందనే కోణంలో వారిని తీవ్రంగా విచారించనున్నారు.

మహారాష్ట్ర టెట్ ప్రశ్నాపత్రాల లీకేజీ వ్యవహారంలో ఇప్పటివరకు పలువురు కీలక వ్యక్తులు పోలీసుల చేతికి చిక్కారు. గతంలోనే నిర్వహించిన దాడుల్లో బిజేంద్ర గుప్తా భార్యతో సహా దాదాపు 12 మంది నిందితులను పోలీసులు ఇప్పటికే అరెస్ట్ చేసి జైలుకు పంపారు. తాజాగా ప్రధాన సూత్రధారి బిజేంద్ర గుప్తా అతడి అనుచరుడి అరెస్ట్‌తో ఈ కేసులో మొత్తం అరెస్టయిన వారి సంఖ్య 14కు చేరిందని పోలీస్ వర్గాలు వెల్లడించాయి. ఈ కేసు విచారణ కేవలం మహారాష్ట్ర సరిహద్దులకే పరిమితం కాకుండా దేశవ్యాప్తంగా సాగుతున్న ఇతర లీకేజీలపై కూడా దృష్టి సారించింది. బిజేంద్ర గుప్తాకు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో క్రియాశీలకంగా పనిచేస్తున్న ఇతర పోటీ పరీక్షల ప్రశ్నాపత్రాల లీక్ సిండికేట్‌లతో బలమైన సంబంధాలు ఉన్నాయని పోలీసులు గట్టిగా అనుమానిస్తున్నారు. వివిధ రాష్ట్రాల్లో జరిగిన అక్రమాల్లో ఇతడి పాత్ర ఉందా అనే దిశగా పోలీస్ అధికారులు సాంకేతిక ఆధారాలను విశ్లేషిస్తున్నారు.

ఈ ఉపాధ్యాయ అర్హత పరీక్ష పేపర్ లీక్ నెట్‌వర్క్ వెనుక ఉన్న పూర్తి మూలాలను బయటకు తీసేందుకు ప్రత్యేక బృందాలు పనిచేస్తున్నాయని పోలీస్ ఉన్నతాధికారులు తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి అక్రమాలు పునరావృతం కాకుండా ఉండేలా, ఈ ముఠాతో సంబంధం ఉన్న ప్రతి ఒక్కరినీ చట్టం ముందు నిలబెడతామని వారు స్పష్టం చేశారు. నిందితులను విచారించడం ద్వారా మరిన్ని సంచలనాత్మక విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు.

## హెచ్-1బీ వీసాలపై ట్రంప్ యంత్రాంగం అక్కసు

న్యూఢిల్లీ,జూలై25(ఆర్ఎన్ఎ): హెచ్-1బీ వీసాలపై ట్రంప్ యంత్రాంగం విధిస్తోన్న ఆంక్షలతో సతమతమవుతున్న భారతీయులను.. ఇప్పుడు మరో బిల్లు ఆందోళనకు గురిచేస్తోంది. రిపబ్లికన్ పార్టీ సభ్యుడు టిమ్ షీహీ సెనెట్‌లో ప్రవేశపెట్టిన బిల్లులో.. కొత్త హెచ్-1బీ వీసాల జారీని మూడు సంవత్సరాల పాటు నిలిపివేయాలని ప్రతిపాదించారు. అలాగే ట్రంప్ యంత్రాంగం విధించిన లక్ష డాలర్ల ఫీజును చట్టబద్ధం చేయాలని పేర్కొన్నారు. అమెరికన్ కార్మికుల హక్కులకు భంగం కలిగించేలా ఉన్న వీసాలను జారీ చేయకూడదని కోరారు. 'ఎండ్ హెచ్-1బీ వీసా యాక్ట్' పేరిట ప్రవేశపెట్టిన బిల్లులో ఈ ప్రతిపాదనలు చేశారు. కొన్ని ప్రత్యేక పోస్టులను నిపుణులైన విదేశీయులతో భర్తీ చేసేందుకు ఈ హెచ్-1బీ ప్రోగ్రామ్‌ను తీసుకువచ్చారు.

# జయహో జెన్‌జీ

మొదటి పేజీ తరువాయి

గత నాలు దశాబ్దాలుగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యా సంస్కరణలోకి పనిచేస్తున్నామని తెలిపారు. దేశ యువత ఆకాంక్షలను నెరవేర్చడంతో తన నైతిక బాధ్యతగా భావించినట్లు లేఖలో పేర్కొన్నారు. 2026 మే 3న నిర్వహించిన నీట్ పరీక్షలో అవకతవకలు వెలుగులోకి రావడంతో కేంద్ర ప్రభుత్వం వెంటనే సీబీఐ విచారణకు ఆదేశించిందని గుర్తు చేశారు. పరీక్షను రద్దు చేసి, మళ్లీ నిర్వహించడంతో పాటు వచ్చే ఏడాది నుంచి కంప్యూటర్ ఆధారిత పరీక్ష విధానంలో నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. 20 లక్షల మందికి పైగా విద్యార్థుల కోసం తిరిగి పరీక్ష విజయవంతంగా నిర్వహించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో జూన్ 21నపరీక్ష విజయవంతంగా పూర్తయిందని అన్నారు. తాను మొదటి రోజు నుంచే బాధ్యత తీసుకున్నానని, ఎగ్జామ్ మాఫియా వల్ల ప్రతిభావంతులైన విద్యార్థులు నష్టపోకుండా కృషి చేశానని పేర్కొన్నారు. జూలై 16న ప్రకటించిన ఫలితాల్లో పేద, వెనకబడిన వర్గాలకు చెందిన అనేక మంది విద్యార్థులు విజయాన్ని సాధించడం సంతోషకరమని అన్నారు. ఇదే సమయంలో బాధ్యతయుతమైన పదవుల్లో ఉన్న వ్యక్తులు విద్యార్థుల్ని తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయడం తనను బాధించిందని చెప్పారు. గత 10 రోజులుగా జరిగిన పరిణామాలు కలిచివేశాయని, ఇది నా వ్యక్తిగత ప్రతిష్టకు సంబంధించిన విషయం కాదని స్పష్టం చేసింది. జంతర్ మంతర్‌తో పాటు దేశవ్యాప్తంగా నెలకొన్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని, దేశవ్యతిరేక శక్తులు దీనిని ఉపయోగించుకోకుండా ఉండేందుకు, జాతీయ ఐక్యత కాపాడేందుకు, విద్యార్థుల భవిష్యత్తు న్యాయపరమైన చిక్కుల్లో పడకుండా ఉండేందుకు, వారు చదువులపై దృష్టి సారించేలా చేయడానే ఉద్దేశంతోనే ప్రధాన మంత్రికి రాజీనామా లేఖ సమర్పించినట్లు వెల్లడించారు. తనపై నమ్మకం ఉంచిన ప్రధాని మోదీకి, కేంద్ర మంత్రివర్గ సహచరులకు, విద్యాశాఖ అధికారులకు థాంక్స్ చెప్పారు. దేశ సేవే తన జీవిత లక్ష్యమని, భవిష్యత్తులోనూ ఒడిశా ప్రజలు, దేశ యువత కోసం సేవ చేస్తూనే ఉంటానని పేర్కొన్నారు.

## ప్రహ్లాద్ జోషికి విద్యాశాఖ అప్పగింత

న్యూఢిల్లీ,జూలై25(ఆర్ఎన్ఎ): ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా అనంతరం విద్యాశాఖ బాధ్యతలను కేంద్ర ప్రభుత్వం మరో మంత్రి ప్రహ్లాద్ జోషికి అప్పగించింది. ప్రస్తుతం కన్స్యూమర్ ఎఫైర్స్ శాఖ మంత్రిగా ఉన్న ఆయనకు అదనపు బాధ్యతలు అప్పగించింది. ప్రధాని సలహా మేరకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రహ్లాద్ జోషికి విద్యాశాఖను కేటాయిస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఇక ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాను కూడా రాష్ట్రపతి ఆమోదించారు. కర్ణాటకలోని ధార్వాడ్ ప్రాంతానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రహ్లాద్ జోషి.. ఆహార, ప్రజాసరఫరా వ్యవహారాలు, పునరుత్పాదక ఇంధన శాఖ వ్యవహారాలను కూడా పర్యవేక్షిస్తున్నారు. భారత్ చొరవతో ఏర్పాటు చేసిన ఇంటర్నేషనల్ సోలార్ అలయన్స్‌కు ప్రెసిడెంట్‌గా ఉన్నారు.

## జంతర్ మంతర్ ఆందోళనకు ముగింపు

### భవిష్యత్‌లో ఎలాంటి కేసులతో విద్యార్థులను వేధించమని హామీ

న్యూఢిల్లీ,జులై 25 (ఆర్ఎన్ఎ): జంతర్ మంతర్ ఆందోళన ముగిసింది. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాతో సిజెపి చేపట్టిన ఆందోళన ముగించారు. కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, జితేంద్ర సింగ్‌లతో తాజా సమావేశం అనంతరం కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ప్రతినిధులు తమ ఆందోళనను విరమిస్తున్నామని ప్రకటించారు. జంతర్‌మంతర్ నుంచి విద్యార్థులు, యువత తిరిగి వెళ్లాలని కోరారు. మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాతో తమకు తొలి విజయం దక్కిందని అన్నారు. నిరసనల సందర్భంగా విద్యార్థులపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లను ఎత్తేసేందుకు కేంద్రం అంగీకరించిందని అన్నారు. నీట్ పేపర్ లీక్ బాధిత కుటుంబాలకు రూ.1 కోటి పరిహారం ఇవ్వాలన్న డిమాండ్‌కు కేంద్రం సానుకూలంగా స్పందించిందని అన్నారు. తాము ఆశించిన చర్యలను కేంద్రం త్వరిత గతిన తీసుకుంటుందన్న విశ్వాసంతో ఆందోళనను విరమిస్తున్నామని అన్నారు. వ్యవహారానికి బాధ్యత వహిస్తూ ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలన్న ప్రధాన డిమాండ్ నెరవేరడంతోపాటు, మిగతా వాటినీ నెరవేర్చేందుకు కేంద్రం అంగీకరించిన నేపథ్యంలో నిరసనలు విరమిస్తున్నట్లు సీజేపీ ప్రకటించింది. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసిన అనంతరం కేంద్రంతో సీజేపీ నేతలు మరోసారి చర్చలు జరిపారు. అనంతరం కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, జితేంద్ర సింగ్‌తో కలిసి సీజేపీ ప్రతినిధులు మీడియాతో మాట్లాడారు. నిరసనకారులపై నమోదైన కేసులను కొట్టివేయాలని కేంద్రాన్ని కోరినట్లు తెలిపారు. కేవలం దిల్లీలోనే కాకుండా దేశవ్యాప్తంగా నమోదైన కేసులను కొట్టివేయాలని కోరినట్లు చెప్పారు. నాలుగు రోజుల్లో కేసులు విత్‌డ్రా చేస్తామని కేంద్రం హామీ ఇచ్చింది. భవిష్యత్‌లోనూ కేసులతో వేధించబోమని స్పష్టత ఇచ్చింది. నీట్ లీక్ వల్ల ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలకు పరిహారం ఇచ్చేందుకు, విద్యావ్యవస్థలో సమూల మార్పులకు కేంద్రం అంగీకరించిందని తెలిపారు. నిరసనకారులపై పెట్టిన కేసులు ఎత్తివేసేందుకు అంగీకరించినట్లు కేంద్ర మంత్రి జేపీ నడ్డా తెలిపారు.

## ధర్మేంద్ర రాజీనామాపై వాంగ్‌చుక్ హర్షం

న్యూఢిల్లీ,జులై 25 (ఆర్ఎన్ఎ): కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ హర్షం వ్యక్తం చేశారు. ఇది పట్టుదలతో యువత సాధించిన విజయని పేర్కొన్నారు. జెన్-జీ, సీజేపీ ప్రతినిధులకు అభినందనలు తెలియజేశారు. ఈ మేరకు తన ఎక్స్ ఖాతాలో శనివారం ఓ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో.. ఇది ప్రజాస్వామ్యం సాధించిన విజయం. ఇది శాంతి, ఓర్పు, నిరంతర పట్టుదలల విజయం. దేశంలోని సీజేపీ, జెన్ జీ యువతకు అభినందనలు. భయాన్ని వీడి దేశం నలుమూలల నుంచి పోరాటానికి కదలివచ్చిన పౌరులందరికీ ధన్యవాదాలు. ఇప్పటివరకు బాధ్యతాయుతమైన సమాధానం కోరాం. ఇకపై సంస్కరణల వైపు సాగుదాం' అని రాసుకొచ్చారు.

## ఇది ముమ్మాటికీ విద్యార్థుల విజయం

### ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై అభిజిత్ దీప్కే

న్యూఢిల్లీ,జూలై25(ఆర్ఎన్ఎ): నీట్ పేపర్ లీక్‌కు వ్యతిరేకంగా కాక్రోచ్ జనతా పార్టీ చేపట్టిన ఆందోళనల నేపథ్యంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేశారు. దీనిపై సీజేపీ హర్షం వ్యక్తం చేసింది. 'ఇది విద్యార్థుల విజయం' అంటూ ఎక్స్‌లో పోస్ట్ చేసింది. ప్రధాన్ రాజీనామాతో దిల్లీలోని జంతర్ మంతర్ వద్ద విద్యార్థులు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే మాట్లాడుతూ.. 'శాంతియుతంగా చేసే ఏ ఆందోళనతో అయినా లక్ష్యం తప్పకుండా నెరవేరుతుంది. దీన్ని గాంధీజీ నుంచి నేర్చుకున్నా. ఈ దేశ యువత శాంతియుత నిరసనలు వృథాగా పోలేదు. విద్యార్థుల పోరాటం ఫలించింది. వారి సత్తా ఏంటో తెలిసింది. ఈ విజయం విద్యార్థులందరిది. ప్రజాస్వామ్యం అంటే ఇదే అని ఆనందం వ్యక్తం చేశారు. మాకు రాజకీయాలు అవసరం లేదు. మా డిమాండ్లలో ఒకటి నెరవేరింది. మిగతా రెండూ నెరవేరే వరకు వేచి చూస్తాం. విద్యార్థులపై దాడి చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలి. విద్యార్థులపై పెట్టిన అన్ని కేసులు పూర్తిగా ఎత్తివేయాలి. విద్యావ్యవస్థను ప్రక్షాళన చేసే వరకు ఈ ఉద్యమం ఆగదు. ఈ సాయంత్రం 6.30 గంటలకు కొవ్వొత్తులతో ర్యాలీ చేద్దాం అని సీజేపీ నేతలు యువతకు పిలుపునిచ్చారు.

### రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు

# అరుదైన గౌరవం

**రొమేనియా విశ్వవిద్యాలయం నుంచి గౌరవ డాక్టరేట్ ప్రదానం**

**విద్య, పరిశోధన రంగాల్లో సహకారాన్ని మరింత బలోపేతం చేయాలి: రాష్ట్రపతి**

న్యూఢిల్లీ, జులై 25 (రుద్రన్యూస్) :

రొమేనియా దేశంలో పర్యటిస్తున్న భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు అక్కడ అరుదైన గౌరవం లభించింది. రొమేనియాలోని ప్రముఖ 'బుకారెస్ట్ యూనివర్సిటీ ఆఫ్ ఎకనామిక్ స్టడీస్' ఆమెను ప్రతిష్టాత్మక గౌరవ డాక్టరేట్‌తో సత్కరించింది. బుకారెస్ట్ నగరంలో అత్యంత వైభవంగా నిర్వహించిన ప్రత్యేక స్నాతకోత్సవ వేడుకలో ఆ విశ్వవిద్యాలయ అధికారులు రాష్ట్రపతికి ఈ డాక్టరేట్‌ను ప్రదానం చేశారు. ఈ వేడుకకు పలువురు విద్యావేత్తలు, ప్రముఖులు హాజరై భారత రాష్ట్రపతికి ఘనంగా అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు, అధ్యాపకులను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించారు. బుకారెస్ట్ యూనివర్సిటీ ఆఫ్ ఎకనామిక్ స్టడీస్‌తో పాటు రొమేనియాలోని ఇతర ఉన్నత విద్యాసంస్థలు భారత్‌తో విద్యాపరమైన సంబంధాలను మరింతగా విస్తరించుకోవాలని పిలుపునిచ్చారు. ఉమ్మడి పరిశోధనలు (జాయింట్ రీసెర్చ్), అధ్యాపకులు మరియు విద్యార్థుల పరస్పర మార్పిడి కార్యక్రమాలను (ఫ్యాకల్టీ అండ్ స్టూడెంట్ ఎక్స్ఛేంజ్) మరింత ఉత్సాహంగా ముందుకు తీసుకెళ్లాలని ఆమె ఆకాంక్షించారు. యువత భవిష్యత్తుపై రాష్ట్రపతి ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ, విద్యార్థులే రేపటి ప్రపంచ నిర్మాణానికి అసలైన శిల్పులని కొనియాడారు. కేవలం వృత్తిపరమైన విజయాలు సాధించడం ద్వారానే జీవితం పరిపూర్ణం కాదని, సమాజం పట్ల బాధ్యత, నైతిక విలువలు తోటివారి జీవితాల్లో తెచ్చే సానుకూల మార్పుల ద్వారానే నిజమైన విజయం ముడిపడి ఉంటుందని ఆమె విద్యార్థులకు హితవు పలికారు. విద్యార్థులు ఉన్నతమైన విలువలను తమ జీవితంలో అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. భారత్, రొమేనియా దేశాల మధ్య సాంస్కృతిక, విద్యా సంబంధాలు మరింత బలపడాల్సిన ఆవశ్యకతను ఈ పర్యటన గుర్తుచేస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు. అంతర్జాతీయ స్థాయిలో భారతదేశ కీర్తి ప్రతిష్టలను ఇటువంటి ఘన సత్కారాలు మరింత ఇనుమడింపజేస్తున్నాయని పలువురు రాజకీయ, విద్యా ప్రముఖులు ప్రశంసించారు. ఈ పర్యటన ద్వారా రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు కొత్త శిఖరాలను తాకనున్నాయని అంచనా వేస్తున్నారు. విశ్వవిద్యాలయం నుంచి ఈ గౌరవాన్ని స్వీకరించడం దేశ ప్రజలందరికీ గర్వకారణమని, ఇది రెండు దేశాల స్నేహానికి ప్రతీక అని రాష్ట్రపతి కార్యాలయం పేర్కొంది.

# హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగం బలంగా ఉంది

మొదటి పేజీ తరువాయి

రిజిస్ట్రేషన్ల శాఖ మంత్రిగా తన వద్ద స్పష్టమైన గణాంకాలు, ఆధారాలు ఉన్నాయని, తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దని కోరారు.గత రెండున్నరేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రాష్ట్ర రియల్ ఎస్టేట్ రంగం సుమారు 15 నుంచి 20 శాతం వరకు వృద్ధి చెందగా, ఫ్లాట్ల విక్రయాలు దాదాపు 40 శాతం పెరిగాయని మంత్రి వెల్లడించారు. గత పదేళ్లతో పోలిస్తే గత రెండున్నరేళ్లలో నివాస గృహాల మార్కెట్ గణనీయంగా విస్తరించిందని, స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖలో నమోదైన డాక్యుమెంట్ల సంఖ్య కూడా ఈ వృద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు. ప్రభుత్వ ప్రతిష్ఠను దెబ్బతీయాలనే ఉద్దేశంతో కొందరు రియల్ ఎస్టేట్ రంగం క్షీణించిందంటూ అసత్య ప్రచారం చేస్తున్నారని ఆరోపించిన మంత్రి, ప్రజలు అలాంటి ప్రచారాన్ని పట్టించుకోవద్దని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డితో కలిసి ఇటీవల దావోస్ పర్యటనకు వెళ్లిన సందర్భంగా పలువురు పారిశ్రామికవేత్తలు హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి వ్యక్తం చేశారని తెలిపారు. నగరాన్ని దీర్ఘకాలిక ప్రణాళికతో అభివృద్ధి చేసే దిశగా ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని చెప్పారు.

రూ. 7,000 కోట్లతో చేపట్టనున్న మూసీ నది పునరుజ్జీవన, సుందరీకరణ తొలి దశ (28 కిలోమీటర్లు) పనులకు వచ్చే వారం నుంచి పది రోజుల్లో టెండర్లు ఆహ్వానిస్తామని వెల్లడించారు.

అలాగే రూ.24,000 కోట్ల అంచనా వ్యయంతో 76 కిలోమీటర్ల మేర హైదరాబాద్ మెట్రో రెండో దశ విస్తరణ, పాతబస్తీతో పాటు ఇతర ప్రాంతాలకు మెట్రో అనుసంధానం పనులు త్వరలో ప్రారంభమవుతాయని తెలిపారు. ప్రతిపాదిత రీజినల్ రింగ్ రోడ్ (===)ను ఔటర్ రింగ్ రోడ్ (ా==)తో అనుసంధానించే రేడియల్ రోడ్ల నిర్మాణానికి కూడా ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు.

హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దే ప్రభుత్వ ప్రయత్నాలకు రియల్ ఎస్టేట్ రంగ ప్రతినిధులు సహకరించాలని మంత్రి కోరారు. గృహ కొనుగోలుదారుల విశ్వాసాన్ని పొందాలంటే ఫ్లాట్లను సకాలంలో అందజేయడంతో పాటు పారదర్శకత, విశ్వసనీయత పాటించాలని సూచించారు.



## గ్రామీణ ఆరోగ్య సేవల్లో ఆర్ఎంపీల పాత్ర కీలకం

**: ఎమ్మెల్యే డా. చదలవాడ అరవిందబాబు**

**నరసరావుపేటలో అనుభవ వైద్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర, జిల్లా కార్యాలయాల ప్రారంభం**

నర్సరావుపేట, జూలై 25: గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ప్రాథమిక ఆరోగ్య సేవలు అందించడంలో ఆర్ఎంపీ వైద్యుల పాత్ర అత్యంత కీలకమని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు పేర్కొన్నారు. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో ఆంధ్రప్రదేశ్ అనుభవ వైద్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర మరియు జిల్లా కార్యాలయాలను శనివారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు సంఘం ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అనుభవజ్ఞులైన వైద్యులంతా ఒకే వేదికపైకి వచ్చి సంక్షేమ సంఘాన్ని ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమని, సంఘం ద్వారా వైద్యుల సంక్షేమంతో పాటు గ్రామీణ ప్రజలకు మరింత నాణ్యమైన వైద్య సేవలు అందేలా కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా సేవలందిస్తూ ప్రజల్లో ఆరోగ్య అవగాహన పెంపొందించడంలో ఆర్ఎంపీ వైద్యులు భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే చదలవాడ పిలుపునిచ్చారు. గ్రామీణ ఆరోగ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో ఇటువంటి సంఘాలు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఆర్ఎంపీ వైద్యుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు తన వంతు సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వాకా అంకిరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అత్తలూరి వెంకయ్య, పల్నాడు జిల్లా అధ్యక్షుడు సోమగిరి వీరాంజనేయులుతో పాటు రాష్ట్ర, జిల్లా నాయకులు, ఆర్ఎంపీ వైద్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## కలెక్టరేట్ ఆవరణలో మీడియా పాయింట్ ఏర్పాటు చేయాలి: ఏపీజేఎఫ్

**బాపట్లలో ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టు ఫోరం సమావేశం**

**జర్నలిస్టుల సమస్యలపై చర్చ**

బాపట్ల, జూలై 25: జిల్లా కలెక్టరేట్ ఆవరణలో మీడియా పాయింట్ ఏర్పాటు చేయడంతో పాటు ప్రెస్ క్లబ్ నిర్మాణం కోసం స్థలం కేటాయించాలని ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టు ఫోరం (ఏపీజేఎఫ్) డిమాండ్ చేసింది. శనివారం బాపట్ల ఎన్జీవో భవనంలో నిర్వహించిన జర్నలిస్టు ఫోరం నియోజకవర్గ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు డి. విజయభాస్కర్ మాట్లాడారు. రాష్ట్ర కమిటీ సూచనల మేరకు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో కమిటీలను ఏర్పాటు చేస్తూ జర్నలిస్టుల సమస్యలపై పోరాడుతామని చెప్పారు. సమావేశంలో పాల్గొన్న సీనియర్ జర్నలిస్టులు కె. ప్రభాకర్, వేజండ్ల శ్రీనివాసరావు, బత్తుల యజ్ఞ సురేష్ మాట్లాడుతూ.. జర్నలిస్టుల పిల్లలకు పాఠశాలల్లో కల్పిస్తున్న ఫీజు రాయితీని ఇంటర్మీడియట్ వరకు వర్తింపజేయాలని, అర్హులైన జర్నలిస్టులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని కోరారు. సమావేశం అనంతరం ఏపీజేఎఫ్ బాపట్ల నియోజకవర్గ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా వేజండ్ల శ్రీనివాసరావు, గౌరవ సలహాదారుగా బండ్రెడ్డి గోపి ఎంపికయ్యారు. ప్రింట్ మీడియా విభాగం అధ్యక్షుడిగా కోటి ఉమామహేశ్వరరావు, కార్యదర్శిగా బొగ్గవరపు శివకుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పాలపర్తి రాము, ఉపాధ్యక్షులుగా బండ్రెడ్డి అంకమ్మ, విష్ణు సాయిరాం, సహాయ కార్యదర్శులుగా రాబర్ట్ వెస్లీ, శ్రీకాంత్, ట్రెజరర్‌గా జోగి సువర్ణ రాజు ఎన్నికయ్యారు. ఎలక్ట్రానిక్ మీడియా విభాగం అధ్యక్షుడిగా బత్తుల యజ్ఞ సురేష్, కార్యదర్శిగా ఇందేటి ప్రసాద్, సహాయ కార్యదర్శిగా పెరికల బాబు, ట్రెజరర్‌గా ఎర్రంశెట్టి పవన్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జర్నలిస్టులతో పాటు చీరాల నియోజకవర్గ అధ్యక్షుడు వి. నాగమణి బాబు, సీనియర్ జర్నలిస్ట్ కె. ఇజ్రాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## సింహపురి ఈ-బస్సు డిపోలో పవర్ రూమ్ ప్రారంభించిన మంత్రి మండిపల్లి

**తొలి దశలో 750 ఎలక్ట్రిక్ బస్సులు**

విశాఖపట్నం, జూలై 25: రాష్ట్రంలో పర్యావరణహిత, ఆధునిక ప్రజా రవాణా వ్యవస్థను అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం విశాఖపట్నంలోని సింహపురి ఈ-బస్సు డిపోలో నూతనంగా ఏర్పాటు చేసిన పవర్ రూమ్‌ను ఆయన ప్రారంభించి, డిపోలోని సబ్‌స్టేషన్, ఛార్జింగ్ స్టేషన్ తదితర మౌలిక సదుపాయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తొలి ఏకాదశి పర్వదినాన రాష్ట్రంలోనే మొదటి ఈ-బస్ పవర్ రూమ్ ప్రారంభం కావడం శుభపరిణామమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఎలక్ట్రిక్ ప్రజా రవాణాను వేగంగా విస్తరిస్తున్నామని తెలిపారు. ౹ాపీ వ-దీబం ౹ావఘు' పథకం కింద రాష్ట్రానికి తొలి దశలో 750 ఎలక్ట్రిక్ బస్సులు రానుండగా, అందులో విశాఖపట్నానికే 100 బస్సులు కేటాయించినట్లు వెల్లడించారు. భవిష్యత్తులో విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి, రాజమండ్రి, గుంటూరు నగరాల్లోనూ దశలవారీగా ఈ-బస్సులు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. ఏపీఎస్ఆర్టీసీ ప్రైవేటీకరణపై వస్తున్న పుకార్లను మంత్రి ఖండించారు. కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్నంత కాలం సంస్థను ప్రైవేటీకరించే ప్రసక్తే లేదని, ఆర్టీసీని మరింత బలోపేతం చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అనంతరం డిపో కమిటీలు, కార్మికుల సంఘం సభ్యులు మంత్రి రాంప్రసాద్ రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ అధికారులు, ఇంజినీర్లు, డిపో మేనేజర్లు, ఉద్యోగులు మరియు వివిధ ఆర్టీసీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



### జూలై 27 నుంచి ప్రతిష్టాత్మకంగా

# ఇంటింటికి తెలుగుదేశం

**నాయకులతో ప్రభుత్వ విప్ బొండా ఉమామహేశ్వరరావు సమీక్ష**

విజయవాడ, జూలై 25: కూటమి ప్రభుత్వం గడిచిన రెండేళ్లలో సాధించిన ప్రగతి, సంక్షేమ ఫలాలను ప్రతి ఇంటా ప్రచారం చేయడమే లక్ష్యంగా జూలై 27 నుంచి 40 రోజుల పాటు అత్యంత ప్రతిష్టాత్మకంగా 'ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ప్రభుత్వ విప్, విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు తెలిపారు. శనివారం విజయవాడ దీ=ూ రోడ్డులోని తన శాసనసభ్యుల కార్యాలయంలో ఈ కార్యక్రమ రూపకల్పనపై పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... '2 ఏళ్ల నమ్మకం -- అభివృద్ధి, సంక్షేమం' అనే నినాదంతో సాగే ఈ ప్రచార యాత్ర ద్వారా ప్రతి ఇంటినీ సందర్శించి, ప్రభుత్వ విజయాలను ప్రజలకు వివరిస్తామని, అలాగే వారి నుంచి నేరుగా సమస్యలు, సూచనలు స్వీకరించి పరిష్కారానికి కృషి చేస్తామని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో శరవేగంగా జరుగుతున్న అభివృద్ధిని 'వీమిణా' యాప్ సాంకేతికత ద్వారా ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకెళ్లాలని బొండా ఉమ పిలుపునిచ్చారు. మండల, డివిజన్, క్లస్టర్, బూత్ స్థాయి నాయకులు మరియు ప్రజాప్రతినిధులు పూర్తి సమన్వయం, అంకితభావంతో పనిచేసి ఈ 40 రోజుల బృహత్ ప్రచార కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని ఆకాంక్షించారు.



### ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా

# దేశ యువశక్తి విజయం

**బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి**



నిజామాబాద్,జూలై25:కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా దేశ యువత మొక్కవోని పోరాట పటిమతో సాధించిన ప్రజాస్వామ్య విజయమని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా విద్యార్థులు, యువత రాజకీయాలకు అతీతంగా తమ భవిష్యత్తు కోసం, విద్యా వ్యవస్థలో పారదర్శకత కోసం చేపట్టిన ఉద్యమం చివరకు ఫలితాన్ని ఇచ్చిందన్నారు. పరీక్షల నిర్వహణలో జరిగిన అవకతవకలు, విద్యార్థుల భవిష్యత్తుపై నెలకొన్న అనిశ్చితికి వ్యతిరేకంగా యువత శాంతియుతంగా, ప్రజాస్వామ్యబద్ధంగా చేసిన పోరాటానికి కేంద్ర ప్రభుత్వం చివరకు స్పందించి దిగిరాక తప్పలేదన్నారు. ఉద్యమాన్ని అణచివేసేందుకు ప్రభుత్వం లాఠీచార్జీలు, భాష్పవాయు గోళాలు, నిర్బంధాలను ఆశ్రయించినప్పటికీ, దేశ యువత ఏమాత్రం వెనక్కి తగ్గకుండా అపారమైన ధైర్యంతో తమ ఉద్యమాన్ని కొనసాగించిందన్నారు. 'అధికారం ఎంత బలంగా కనిపించినా, చైతన్య వంతమైన యువత సంకల్పం ముందు తలవంచక తప్పదనే విషయాన్ని ఈ ఉద్యమం మరోసారి నిరూపించింది' అని అన్నారు. యువత ఐక్యపోరాటం ముందు ప్రభుత్వం దిగివచ్చే పరిస్థితి ఏర్పడిందని, ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా ఆ ప్రజాస్వామ్య పోరాటానికి లభించిన నైతిక విజయమని పేర్కొన్నారు. కానొక సందర్భం లో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నట్టు ?'దేశం కోసం అవసరం వచ్చినప్పుడు ఇండియా రియాక్ట్ అవుతుంది'? అనే మాటలను ఎమ్మెల్యే గుర్తు చేశారు. నేడు దేశ యువత అదే విషయాన్ని మరోసారి సాక్షాత్కరించిందన్నారు. 'యువత ప్రశ్నించడం ప్రారంభిస్తే అధికార వ్యవస్థలు జవాబుదారీతనం వహించక తప్పదు. ప్రజాస్వామ్యంలో ప్రజల గొంతుకే అంతిమ తీర్పు' అని అన్నారు. చదువుకున్న యువత కేవలం ఉద్యోగాల కోసం మాత్రమే కాదు... దేశ భవిష్యత్తు కోసం కూడా పోరాడుతుందని ఈ ఉద్యమం స్పష్టం చేసిం. జ్ఞానం, చైతన్యం, ఐక్యత కసొస్తే ఏ అహంకారమైనా కూలిపోవాల్సిందే' అని వేముల ప్రశాంత్ రెడ్డి పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తు, విద్యా వ్యవస్థ విశ్వసనీయత, పరీక్షల పారదర్శకత వంటి అంశాల్లో కేంద్ర ప్రభుత్వం సమగ్ర సంస్కరణలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. 'సమస్యలు మొదలైన వెంటనే బాధ్యతాయుతంగా స్పందించి ఉంటే ఈ పరిస్థితి వచ్చే కాదు. విద్యార్థుల ఆవేదనను నిర్లక్ష్యం చేయడం వల్లే ఈ పరిణామాలు చోటుచేసుకున్నాయి' అని విమర్శించారు. ఇకపై దేశంలో ఏ విద్యార్థి కూడా పరీక్షల అవకతవకల కారణంగా నష్టపోకుండా కఠినమైన, పారదర్శకమైన పరీక్షల వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోరారు. 'ఇది ఒక వ్యక్తి రాజీనామాతో ముగిసే అంశం కాదు. దేశ విద్యా వ్యవస్థపై విద్యార్థుల్లో సంపూర్ణ విశ్వాసం నెలకొనే వరకు సంస్కరణలు కొనసాగా. అదే ఈ ఉద్యమం ఇచ్చిన అసలైన సందేశం' అని వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు.,÷శిశ యువతకు ఈ విజయం ఆత్మవిశ్వాసాన్ని మరింత పెంచుతుందని, ప్రజాస్వామ్యబద్ధంగా, శాంతియుతంగా పోరాడితే మార్పు సాధ్యమేననే నమ్మకాన్ని ఈ ఉద్యమం దేశ ప్రజల్లో మరింత బలపరిచిందని ఆయన పేర్కొన్నారు



# గుజరాత్‌లో వరదల బీభత్సం

**వల్సాద్‌లో నీట మునిగిన గృహసముదాయాలు**

గాంధీనగర్,జూలై25 : గుజరాత్‌లోని వల్సాద్‌లో భారీ వర్షాలకు నివాస సముదాయాలు నీట మునిగాయి. ఓ వ్యక్తి తన ఇంటి బయట వరద నీటిలో నిలబడి ఉన్న వీడియో వైరల్ అయింది. ఇక్కడ పరిస్థితులు ఎంత దారుణంగా ఉన్నాయో ఆ వీడియో చూస్తే తెలుస్తోంది. ఇటీవల ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాల కారణంగా వీధులు, రోడ్లు పూర్తిగా నీట మునిగిపోవడంతో, సదరు యువకుడు తన ఇంటి బయట మెడలోతు వరద నీటిలో నిలబడి పరిస్థితిని వివరించాడు. పార్క్ చేసిన వాహనాలు, ప్రహరీలు, భవనాల పైభాగాలు మాత్రమే బయటకు కనిపిస్తున్న ఈ దృశ్యాలు వరద తీవ్రతను స్పష్టంగా చూపిస్తున్నాయి. ఈ వీడియోలో సదరు వ్యక్తి మునిగిపోయే స్థాయిలో నీరు చేరడం చూసి నెటిజన్లు షాక్ అవుతున్నారు. వీధులు, ఖాళీ స్థలాల మధ్య తేడా తెలియకుండా అంతా జలమయం కావడంతో అక్కడి నివాసితుల దైనందిన జీవితం పూర్తిగా స్తంభించిపోయింది. పట్టణాల్లో అరకొరగా ఉన్న మురుగునీటి పారుదల వ్యవస్థలు, ఈ తరహా ముంపునకు ప్రధాన కారణమని ఆన్‌లైన్‌లో పెద్ద ఎత్తున విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ దృశ్యాలు చూసిన పలువురు నెటిజన్లు శివమ్ సింగ్, ఇతర నివాసితులు సురక్షితంగా ఇళ్లలోనే ఉండాలని కోరారు. మరోవైపు అధికారులు, రెస్క్యూ టీమ్ ఇప్పటికే పలువురిని సురక్షిత ప్రదేశాలకు తరలించినట్లు సమాచారం.




## మీరిచ్చే ప్రతి పైసా.. ప్రజాస్వామ్య పరిరక్షణకే!

ఉన్నది ఉన్నట్లు చెప్పే తత్వం..
ఎవరికీ కొమ్ముకాయని పథం..
ప్రజా సమస్యలపై యుద్ధం..
ప్రజా హితమే మా శపథం..
ప్రజాపోరులో మేము సంసిద్ధం..
ఇదే నేటి 'ఈవార్తలు' నైజం!

అక్షరమే అస్త్రంగా, ప్రభుత్వాన్ని సరైన దారిలో నడిపించే శస్త్రంగా, వార్తలను నిక్కచ్చిగా అందిస్తూ సాగుతున్న అలుపెరుగని ప్రయాణం మాది. పాలకుల తప్పులను ఎండగడుతూ, వ్యవస్థలను గాడిలో పెట్టే శక్తిమంతమైన శస్త్రం నేటి 'ఈవార్తలు'. ఎవరికీ తలొగ్గని కలం, న్యాయం కోసం గొంతెత్తే గళం.. మన పత్రిక. నిష్పక్షపాత జర్నలిజం మనుగడ సాగించాలంటే అది ప్రజాబలంతోనే సాధ్యం. మీరు అందించే ప్రతి పైసా ఆర్థిక దన్ను మాత్రమే కాదు, అక్రమాలపై మేము ఎక్కుపెట్టే అస్త్రానికి పదును. ప్రజాసమస్యలపై రాజీలేని పోరాటానికి, నిజాలను నిర్భయంగా చాటిచెప్పడానికి మాతో చేయి కలపండి. సత్యాన్వేషణలో భాగస్వాములుకండి.. ప్రజాస్వామ్య పరిరక్షణలో తోడుగా నిలవండి.

- శ్రావణ్ కుమార్ బొమ్మకంటి, ఎడిటర్

సందేహాలకు 94404 55811 నంబర్‌ను సంప్రదించవచ్చు.


## బాలయ్య శస్త్రచికిత్స విజయవంతం

బంజారాహిల్స్, జూలై 25: నటుడు, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు ఇటీవల సినిమా షూటింగ్‌లో గాయమైన నేపథ్యంలో నిర్వహించిన మోకాలి శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తైంది. ఈ విషయాన్ని ఆయన కుమార్తె నారా బ్రహ్మణి సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. "నాన్న సర్జరీ విజయవంతంగా పూర్తైంది. ప్రస్తుతం ఆయన కోలుకుంటున్నారు. త్వరలోనే మళ్లీ పనుల్లోకి వస్తారు. ఆయన త్వరగా కోలుకోవాలని ప్రార్థించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు" అని బ్రహ్మణి పేర్కొన్నారు. ఈ సమాచారం తెలిసిన అభిమానులు, సినీ ప్రముఖులు బాలయ్య త్వరగా పూర్తిగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## కోమటిరెడ్డి నాకు టిక్కెట్ ఇవ్వడడేంటి

**కాంగ్రెస్‌లో అధిష్టానమే టిక్కెట్ ఇస్తుంది**

**రాజగోపాల్‌రెడ్డికి మందుల సామేల్ కౌంటర్**

సూర్యాపేట,జూలై25 : తుంగతుర్తిలో తప్పుడు వ్యక్తిని తీసుకొచ్చి టికెట్ ఇప్పించానంటూ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్‌గోపాల్ రెడ్డి చేసి వ్యాఖ్యలపై ఎమ్మెల్యే మందుల సామేల్ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్‌గోపాల్.. పార్టీ మారి కాంగ్రెస్‌లోకి వచ్చారని.. ఆయన కంటే ముందు తానే కాంగ్రెస్‌లోకి వచ్చినట్లు చెప్పారు. కాంగ్రెస్ పార్టీలో టికెట్ ఇచ్చేది అధిష్ఠానం మాత్రమే అని చెప్పుకొచ్చారు. 'నాకు రెడ్లు ఓటేశారు, రాజ్‌గోపాల్ రెడ్డికి మాదిగలు ఓటేశారు. రెడ్లు, దళితులతోనే రాజ్యం నడవదు. నాకు టిక్కెట్ ఇచ్చింది ఏఐసీసీ. రాజగోపాల్ రెడ్డి కాదు. నా నియోజకవర్గానికి వచ్చి రోడ్డును పరిశీలించిన కోమటిరెడ్డి.. నాతో ఒక్కమాట కూడా చెప్పలేదు. మునుగోడులో నా క్యాడర్ కూడా ఉంది. మునుగోడులో రాజ్‌గోపాల్‌ను గెలిపించినందుకు నా క్యాడర్ బాధపడుతోంది' అని ఎమ్మెల్యే మందుల సామేల్ వ్యాఖ్యానించారు.

## హిందూ జింక్ లాభం డబుల్

న్యూఢిల్లీ: ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో వేదాంత గ్రూప్ సంస్థ హిందుస్తాన్ జింక్ (హెచ్‌జెడ్ఎల్) నికర లాభం రెట్టింపునకు పైగా పెరిగి రూ. 5,469 కోట్లకు చేరింది. గత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో ఇది రూ. 2,234 కోట్లు. ఇక ఆదాయం సైతం 72 శాతం ఎగిసి రూ. 13,033 కోట్లకు పెరిగింది. క్రితం క్యూ1లో ఇది రూ. 7,591 కోట్లు.లోహాల ధరలు .. ఉత్పత్తి పెరగడం, బై--ప్రోడక్టుల ద్వారా మరింత ఆదాయం లభించడం, డాలరు పటిష్టంగా ఉండటం తదితర అంశాల కారణంగా ఆదాయం గణనీయంగా వృద్ధి చెందినట్లు కంపెనీ తెలిపింది. మరోవైపు, ప్రభుత్వ రంగ ఉక్కు దిగ్గజం సెయిల్ మాజీ సీఎండీ అమరేందు ప్రకాశ్‌ని చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, హోల్ టైమ్ డైరెక్టర్‌గా నియమించుకున్నట్లు వివరించింది. ఇది ఆగస్టు 1 నుంచి అమల్లోకి వస్తుందని పేర్కొంది.



## రూ.47.99 లక్షల హోండా కొత్త కారు లాంచ్!

హోండా కంపెనీ భారతదేశంలో రూ.47.99 లక్షల (ఎక్స్-షోరూమ్, ఢిల్లీ) ప్రారంభ ధరతో లాంచ్ చేసింది. అయితే ఈ కారు కోసం మే నెల నుంచి ప్రీ-బుకింగ్‌లు ప్రారంభమయ్యాయి. కాగా ఇప్పుడు డెలివరీలు మొదలయ్యాయి. సంస్థ దీనిని జపాన్ నుంచి కంప్లీట్లీ బిల్ట్ యూనిట్ (జదీఖ)గా దిగుమతి చేస్తుంది.కంపెనీ లాంచ్ చేసిన్గ =-ఎ వ:ఎజుఎ మొదటి రెండు బ్యాచ్‌లు ఇప్పటికే పూర్తిగా అమ్ముడైపోయినట్లు సమాచారం. సంస్థ ఇండియన్ మార్కెట్ కోసం రూ.160 యూనిట్లను కేటాయించినట్లు తెలుస్తోంది. దీన్నిబట్టి చూస్తే.. ధర ఎక్కువైనా హోండా కారుకు మంచి డిమాండ్ ఉన్నట్లు స్పష్టంగా తెలుస్తోంది.హోండ్గా =-ఎ 2.0-లీటర్, ఫోర్ సిలిండర్ పెట్రోల్ ఇంజన్‌తో పనిచేస్తుంది, దీనికి రెండు ఎలక్ట్రిక్ మోటార్లు జత చేయబడ్డాయి. ఇది 5,000-6,000 తీజూఎ వద్ద 181 దీప్త్రజూ పవర్, 0-2,000 తీజూఎ వద్ద 315 చీఎ టార్క్ అందిస్తుంది. పవర్ అనేది వ-జుు ద్వారా ముందు చక్రాలకు వెళుతుంది. బ్యాటరీ రీజెనరేషన్ కోసం ఇందులో ప్యాడిల్ షిఫ్టర్లు ఉన్నాయి.ఈ హైబ్రిడ్ మోడల్ కేవలం 8 సెకన్లలో 0 నుండి 100 కిలోమీటర్ల వేగాన్ని అందుకోగలదని, దీని గరిష్ట వేగం 172 కిలోమీటర్లు అని హోండా పేర్కొంది. మైలేజ్ మాత్రం లీటరుకు 22.79 కిలోమీటర్లు అని కూడా కంపెనీ తెలిపింది. ఇది ట్విలైట్ మిస్ట్ బ్లాక్ పెర్ల్, మెటియోరాయిడ్ గ్రే మెటాలిక్, ప్లాటినం వైట్ పెర్ల్, క్రిస్టల్ బ్లాక్ పెర్ల్ అనే రంగులలో లభిస్తుంది.

## కాక్రోచ్' సాఫ్ట్‌వేర్ కంపెనీ గురించి తెలుసా?

ఢిల్లీలో జంతర్‌మంతర్ వద్ద కొనసాగుతున్న కాక్రోచ్ జనతా పార్టీ నిరసనల కారణంగా సోషల్ మీడియాలో 'కాక్రోచ్ ల్యాబ్స్' అనే పేరు కూడా ట్రెండ్‌గా మారింది. పార్టీ పేరుకు, అమెరికాకు చెందిన ఈ సాఫ్ట్‌వేర్ కంపెనీకి ఎలాంటి సంబంధం లేకపోయినా, పేరులోని "కాక్రోచ్" పదం ఒకటే కావడంతో నెటిజన్లు మీమ్స్, పోస్టులతో వైరల్ చేశారు. ఈ నేపథ్యంలో కంపెనీలో పనిచేసే ఓ ఉద్యోగి కూడా "మా కంపెనీకి రాజకీయాలతో ఎలాంటి సంబంధం లేదు" అనే భావనతో సోషల్ మీడియాలో స్పందించడంతో మరింత చర్చ మొదలైంది.కాక్రోచ్ ల్యాబ్స్ అనేది అమెరికాకు చెందిన క్లౌడ్ డేటాబేస్ సాఫ్ట్‌వేర్ సంస్థ. ఆధునిక క్లౌడ్ అప్లికేషన్ల కోసం అత్యంత వేగంగా, సురక్షితంగా పనిచేసే 'కాక్రోచ్‌డీబీ' అనే డిస్ట్రిబ్యూటెడ్ ాాయీ డేటాబేస్‌ను అభివృద్ధి చేసింది. సిస్టమ్‌లో ఏదైనా సర్వర్ పనిచేయకపోయినా, డేటా కోల్పోకుండా సేవలు కొనసాగించేలా ఈ టెక్నాలజీని రూపొందించారు. అందుకే ఎన్ని విపత్తులు వచ్చినా బతికి బయటపడే కాక్రోచ్ (బొద్దింక) పేరును కంపెనీ బ్రాండ్‌గా ఎంచుకున్నారు.ఈ సంస్థను 2015లో ముగ్గురు మాజీ గూగుల్ ఇంజినీర్లు స్పెన్సర్ కిమ్‌బాల్, పీటర్ మ్యాటిస్, బెన్ డార్నెల్ స్థాపించారు. గూగుల్‌లో భారీ స్థాయి డేటా సిస్టమ్‌లపై పనిచేసిన అనుభవంతో, క్లౌడ్ యుగానికి సరిపోయే కొత్త తరహా డేటాబేస్‌ను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో కంపెనీని ప్రారంభించారు. సంస్థ సహవ్యవస్థాపకుడు స్పెన్సర్ కిమ్‌బాల్ ప్రస్తుతం కంపెనీ సీఈవోగా కొనసాగుతున్నారు. గూగుల్‌లో పనిచేసే ముందు ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన ఓపెన్‌సోర్స్ ఇమేజ్ ఎడిటింగ్ సాఫ్ట్‌వేర్

## ధార్మేంద్రా ఆదార్శంగా.. లోకేశ్ రాజీనామా చేయాలి

**డిఎస్సీలో అక్రమాలకు బాధ్యాత వహించాలి**

**జక్కంపూడి రాజా డిమాండ్**



విజయవాడ,జులై 25 : ఏపీలో డీఎస్సీలో జరిగిన అక్రమాలకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాధ-్యత వహిస్తూ రాజీనామా చేయాలని వైఎస్సార్‌సీపీ డిమాండ్ చేసింది. ధ-ర్మేంద్ర- ప్రధాన్‌ను ఆద-ర్శంగా తీసుకోవాలని సూచించింది. లోకేష్‌పై వస్తున్న ఆరోపణలకు ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని, ఇప్పటివరకూ డీఎస్సీలో అక్రమాలపై చంద్ర-బాబ ు, లోకేష్‌లు ఎంద-ుకు స్పందించలేద-ని ప్రశ్నించింది. ఆ ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేసింది. డీఎస్సీలో అక్రమాలకు బాధ-్యత వహించాల్సిన నారా లోకేష్ మంత్రి పద-విలో కొనసాగడం సరికాద-ని, రాజీనామా చేసి విచారణకు సహకరించాలని సూచించింది. విచారణ నుంచి తప్పించుకోవడం అనుమానాలకు తావిస్తోంద-ని, టీచర్ పోస్టుల కోసం బేరసారాల వీడియోలు బ యటకొచ్చినా నామమాత్రపు కేసులతో విచారణను నీరుగార్చారని వైఎస్సార్‌సీపీ ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. ప్రజలకు పూర్తి వివరాలు వెల్లడించాల్సిన అవసరం ఉంద-ని, ఇంద-ులో నిజాలు నిగ్గు తేల్చే వరకూ ప్రజా ఉద-్యమం కొనసాగిస్తామని వైఎస్సార్‌సీపీ హెచ్చరించింది. నీట్ పేపర్ లీక్ అంశానికి సంబ ంధించి సీజేపీ ఆందోళనలతో కేంద్ర-విద్యాశాఖ పద-వికి ధ-ర్మేంద్ర- ప్రధాన్ రాజీనామా చేశారని, ఆయన్ని అనుసరిస్తూ ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కూడా రాజీనామా చేయాలని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా డిమాండ్ చేశారు. ఏపీ డీఎస్సీలో అక్రమాలు జరిగిన విషయం అంద-రికి తెలిసిన విషయమేనని, దానికి నారా లోకేష్ బాధ-్యత వహిస్తూ రాజీనామా చేయాలన్నారు. జాతీయ నేత ధ-ర్మేంద్ర- ప్రధాన్‌ను ఆద-ర్శంగా తీసుకుని నారా లోకేష్ కూడా రాజీనామా చేయాలన్నారు. కేంద్ర-ంలో టీడీపీ భాగస్వామ్య పార్టీ కాబ ట్టి వారిని అనుసరిస్తూ లోకేష్ రాజీనామా చేయాలన్నారు. డీఎస్సీలో జరిగిన తప్పిదాలకు బాధ-్యత వహిస్తూ తక్షణమే లోకేష్ రాజీనామా చేయాలని, అలా చేయకపోతే యువత ఆగ్రహానికి లోకేష్ గురి కావాల్సి వస్తుంద-న్నారు.

# రియల్ ఎస్టేట్ రంగంపై గోబెల్స్ ప్రచారం నమ్మొద్దు

## రెండున్నర ఏళ్లలో దాదాపు 40 శాతం రియల్ వృద్ధి.. త్వరలో మూసీ సుందరీకరణకు టెండర్లు

**రియల్ ఎస్టేట్‌తో పాటు పేదాల ఇళ్ల నిర్మాణానికి ప్రాధాన్యత.. రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ , సమాచార శాఖ మంత్రి పొంగులేటి**

హైదారాబాద్,జులై 25 : రాష్ట్రంలో ముఖ్యంగా హైదారాబాద్ లో రియల్ ఎస్టేట్ రంగం కుదేలైందాని కొంతమంది ఉద్దేశపూర్వకంగా గోబెల్స్ ప్రచారం సాగిస్తున్నారని దీనిలో ఏమాత్రం నిజం లేదాని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ , సమాచార పౌరసంబ ంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ఈ విషయంలో స్టాంప్స్ / రిజి స్ట్రేషన్ శాఖ మంత్రిగా స్పష్టమైన ఆధారాలు, వివరాలు ఉన్నాయని అందావలన అటువంటి ప్రచారాలను నమ్మాల్సిన అవసరం లేదాని అన్నారు. శనివారం నాడు నగరంలో జరిగిన ఒక కార్యక్రమంలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ గత రెండున్నర సంవత్సరాల ప్రజా ప్రభుత్వ పాలనలో సుమారు 15 నుంచి 20 శాతం రియల్ ఎస్టేట్ అభివృద్ధి జరిగిందాని , 40 శాతం వరకు ఎ౼ాలాట్ల విక్రయాలు వృద్ధిచెందాయని అన్నారు. గడచిన పదేళ్లతో పోలిస్తే ఈ రెండున్నర ఏళ్లలో రెసిడెన్షియల్ మార్కెట్ విశేషంగా పెరిగిందాని, దీనికి సంబ ంధించి తమ స్టాంప్స్ / రిజి స్ట్రేషన్ శాఖలో పెరిగిన రిజి స్ట్రేషన్ డాక్యుమెంట్ల సంఖ్యనే నిదార్శనమన్నారు. రియల్ ఎస్టేట్ పడిపోయిందాని కొంతమంది పనిగట్టుకొని ఈ ప్రభుత్వంపై బ ురదా చల్లేందాకు ఈ గోబెల్స్ ప్రచారం సాగిస్తున్నారని వాటిని పట్టించుకోవద్దాని మంత్రి అన్నారు. 2004 నుంచి 2014 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో నాటి కాంగ్రెస్ ముఖ్యమంత్రుల చొరవ కారణంగానే



హైదారాబాద్ ఒక రోల్ మోడల్‌గా రూపొందిందాని, వారి దూరదృష్టి వల్లే ఓఆర్ఆర్, అంతర్జాతీయ విమానాశ్రయం, ఐటి సెక్టార్ తదితరాలు 360 డిగ్రీల కోణంలో అభివృద్ధి చెందాయని వివరించారు. అందావల్లే హైదారాబాద్ ఇప్పుడు దేశంలోనే గాక ప్రపంచంలోనే అందారి దృష్టిని ఆకర్షిస్తోందాని, ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారితో కలసి దావోస్ వెళ్లినపుడు అక్కడ కూడా అధికశాతం పారిశ్రామిక వేత్తలు హైదారాబాద్ లో పెట్టుబ డులు పెట్టడానికి ఆసక్తి చూపుతున్నారన్నారు. హైదారాబాద్ నగరం పెట్టుబ డులకు గమ్యస్థానం అవుతుందాన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి దూరదృష్టితో ప్రణాళికా బ ద్ధాంగా హైదారాబాద్ నగరాభివృద్ధికి చర్యలు చేపట్టారు. 7వేల కోట్లతో చేపడుతున్న మూసీ ప్రాజెక్ట్ సుందారీకరణ పట్టాలెక్కనుందాని మంత్రి పొంగులేటి తెలిపారు. 28 కిలోమీటర్ల తొలి విడత అభివృద్ధికి వారం పది రోజుల్లో టెండర్లు పిలవబోతున్నామని చెప్పారు. అదేవిధాంగా పాత బ స్తీ తదితరాలను కలుపుతూ రెండవ విడతగా 76 కిలోమీటర్ల మేర 24వేల కోట్లరూపాయిల ఖర్చుతో మెట్రో విస్తరణ కార్యక్రమం ప్రారంభం కానుందాని తెలిపారు. ఇవేగాక త్రిబ ుల్ ఆర్ నుంచి ఓఆర్ఆర్ కలుపుతూ రేడియల్ రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదానలు సిద్ధామ వుతున్నాయని తెలిపారు. ప్రపంచంలోనే సుందారనగరమైన హైదారాబాద్ ను రియల్ ఎస్టేట్ రంగం పక్షాన కూడా మరింత అభివృద్ధి చెందాడానికి రియల్ ఎస్టేట్ రంగ ప్రతినిధాలు సహకారం అవసరమని, ప్రజలకు నమ్మకంగా, సకాలంలో ఎ౼ాలాట్లను అందించి వారి అభిమానాన్ని చూరగొనాలని మంత్రి హితవు పలికారు. రాష్ట్రంలో భూముల భద్రాత , భరోసా కల్పించేందాకు భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామని , వీటిలో కొన్ని చిన్న చిన్నసమస్యలను సాఫ్ట్ వేర్ పరంగా 15౼20 రోజుల్లో సరిచేసి ప్రజలకు అందాబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. కేవలం రియల్ ఎస్టేట్ రంగం కోసమే గాకుండా పేదాలకు ఇందిరమ్మ ఇళ్లు అందించేందాకు క్యూర్ పరిధిలో తొలివిడతగా లక్ష ఇందిరమ్మ ఇళ్లు అందించేందాకు నిర్ణయించామని, దీని తర్వాత దాఎతిదాఎతాలు ఇళ్ల మంజూరు ఉంటుందాని మంత్రి చెప్పారు. ప్రజలకు ఇళ్ల నిర్మాణానికి 2౼3 లక్షల చదారపు అడుగుల స్థల సేకరణకు ప్రయత్నిస్తున్నామని చెబ ుతూ రియల్ ఎస్టేట్ రంగ ప్రతినిధాల కోరిక మేరకు ఎతాస్ట్ ట్రాక్ సౌకర్యాన్ని కల్పించేందాకు ప్రయత్నిస్తామని మంత్రి పొంగులేటి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రఘురామ రెడ్డి తదితరులు పాల్గన్నారు.

# రాయలసీమను రత్నాలసీమగా మారుస్తా

**వేదావతిని త్వరగా పూర్తి చేసి లిఎట్ట్ చేస్తాం**

**జన్నగిరిని స్వర్ణగిరిగా మారుస్తాం**

**రాయలసీమ స్టీల్స్‌తో యువతకు ఉపాధి కల్పిస్తా**

**కర్నూలు పర్యటనలో సిఎం చంద్రాబాబు హామీ**



కర్నూలు ,జులై 25 : కర్నూలు జి ల్లా పర్యటనలో ముఖ్యమంత్రి నారా చంద్రాబాబ ు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రాప్రదేశ్ అభివృద్ధి, రాయలసీమ ప్రగతి, తీవ్రమవుతున్న ఆర్థిక, నీటి సంక్షోభాలపై ఆయన సుదీర్ఘంగా మాట్లాడారు. రాయలసీమను 'రత్నాల సీమ'గా మారుస్తామని సీఎం ఆకాంక్షించారు. వేదావతి ప్రాజెక్టును త్వరలోనే పూర్తి చేసి, హంద్రీనీవా నుంచి నీటిని లిఫ్ట్ చేస్తామని హామీ ఇచ్చారు. జన్నగిరి గోల్డ్ మైనింగ్‌తో దానికి 'స్వర్ణగిరి'గా పేరు మార్చామని, 2028 మార్చి నాటికి 'రాయలసీమ స్టీల్స్' అందుబాటులోకి తెస్తామని తెలిపారు. పుట్టపర్తి కేంద్రాంగా యుద్ధా విమానాల తయారీ పరిశ్రమను తీసుకొస్తామని, అలాగే రాయలసీమను రూ. లక్ష కోట్లతో 'హార్టికల్చర్ హబ్'గా తీర్చిదిద్దుతామని ప్రకటించారు. ఈ ఏడాది పోలవరం పనులు పూర్తి చేసి, 2027 మార్చి నాటికి జాతికి అంకితం చేస్తామని స్పష్టం చేశారు. ఇరాన్ యుద్ధా పరిణామాల వల్ల గ్యాస్, పెట్రోల్ సరఎతిరా తగ్గి రాష్ట్ర ఆదాయం పడిపోయిందాని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం 51 శాతం తగ్గడం వల్ల భూగర్భ జలాలు దారుణంగా పడిపోయాయని చెప్పారు. అందుకే ఈ ఏడాది రైతులు వరి పంట వేయవద్దాని, ఆరుతడి పంటలు, పండ్లు, కూరగాయలు సాగు చేయాలని సూచించారు. అలూరు నియోజకవర్గంలో తాగునీటి ఎద్దాడిపై సీఎం ఆరా తీశారు. నీటి సరఎతిరాలో ఆలూరు 18 శాతం వెనుకబ డి ఉందాని సభలో ప్రజలు చెప్పగా, సమస్య పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారిస్తానని హామీ ఇచ్చారు. అలాగే.. ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ శ్రద్ధా వహించాలని, జంక్ ఎతుడ్‌కు దూరంగా ఉండాలని కోరారు. దాంపతులు కూడా ఒకే ఇంట్లో ఉంటూ ఎతోన్లకే పరిమితం కావడం సరికాదాన్నారు. ౼ాష్ట్రంలో ఒక దౌర్భాగ్య పార్టీ ఉందాంటూ సీఎం మండిపడ్డారు. బాబాయిని గొడ్డలితో చంపి, ఆ నిందాను తనపై వేసేందాకు ప్రయత్నించారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రాబోయే రోజుల్లో ఎవరు గొడ్డలి ఎత్తినా ఆ చేయి లేకుండా పోతుందాని హెచ్చరించారు. తాము అందించే 'సూపర్ సిక్స్' పథాకాలతో అభివృద్ధి, సంక్షేమం సమతులంగా ముందాకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు.



## అబద్ధాలతో ఆగమాగం అవుతున్న కడియం

**నాడు కాళేశ్వరాన్ని పొగిడి..**

**ఇప్పుడు విమర్శలా**

**దేవాదాులకు అసలు వినాశకర్తవు నీవే**

**మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య**

జనగామ,జులై 25: ఆనాడు కాళేశ్వరం ప్రాజెక్టును ఇంజనీరింగ్ అద్భుతం, వరప్రదాయని, మానస పుత్రిక అని పొగిడిన కడియం శ్రీహరి, నేడు మాటమార్చి కాళేశ్వరం కాదాని కూలేశ్వరం అనడం ఆయన నైజానికి నిదార్శనమని మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య విమర్శించారు. దేవాదాులకు కడియం సృష్టికర్త కాదాని, వినాశక కర్త అని ధ్వాజమెత్తారు. స్టేషన్ ఎతునపూర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గత వారం రోజులుగా నియోజకవర్గంలో తిరుగుతూ కడియం శ్రీహరి అబ ద్ధాలు మాట్లాడుతూ ఆగమాగం అవుతున్నారని ఎద్దేవా చేశారు. ఆయన మాటలన్నీ చిన్నపిల్లల చిలిపి చేష్టలు, కారుకూతల్లాగే ఉన్నాయని మండిపడ్డారు. తెలంగాణను ఎండబెడుతూ ఆంధ్రాప్రదేశ్ కి నీటిని దోచిపెట్టేలా రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. కాళేశ్వరం అంటే కేవలం మేడిగడ్డ మాత్రమే కాదాని, 16 రిజర్వాయర్లకు నీరందించే కల్పతరువు అని స్పష్టం చేశారు. కేసీఆర్‌కు చెడ్డపేరు తేవడానికే కాళేశ్వరంపై రేవంత్ రెడ్డి కుట్రలు చేస్తున్నారని, ఇప్పుడు కేంద్రానికి లేఖలు రాయడం విడ్డూరంగా ఉందాని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డికి ప్రాజెక్టులపైనా, రైతుల సమస్యల పైనా కనీస అవగాహన లేదాని రాజయ్య దుుయ్యబ ట్టారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి పాలన వల్ల కరువు వస్తే, స్టేషన్ ఎతునపూర్ నియోజకవర్గంలో కడియం శ్రీహరి వల్ల కరువు వచ్చిందాని వ్యాఖ్యానించారు. నకిలీ కాంగ్రెస్‌లోకి వెళ్లిన కడియం శ్రీహరి, ఎమ్మెల్యేగా ఉండి కూడా పంటలకు నీళ్లు ఇవ్వలేకపోతున్నానని చెప్పడం సిగ్గుచేటని అన్నారు. కడియం కేవలం కమిషన్లు వచ్చే పనులపైనే దృష్టి పెడతారని, కమిషన్లకు కక్కుర్తి పడి ప్రాజెక్టుల అంచనాలు పెంచిన చరిత్ర ఆయనదాని తీవ్ర ఆరోపణలు చేశారు. నియోజకవర్గానికి ఎవరు ఎంత చేశారనే దానిపై బ హిరంగ చర్చకు రావలసిందిగా కడియం శ్రీహరికి రాజయ్య సవాల్ విసిరారు. నేను చేసిన అభివృద్ధి పనులపై, నువ్వు చేసిన పనులపై చర్చకు సిద్ధాం.. స్టేషన్ ఎతునపూర్ అంబేద్కార్ విగ్రహం వద్దాకు రావాలని సవాల్ చేశారు. అలాగే అసలు సిసలైన కాంగ్రెస్ నాయకులకు పదావులు రాకుండా కడియం అడ్డుకుంటున్నారని మండ ిపడ్డారు. ఎక్కువ మాట్లాడకుండా కుక్కిన పేనులాగా ఉండు బిడ్డా అంటూ కడియం శ్రీహరికి పరోక్షంగా హెచ్చరికలు జారీ చేశారు.

# రాష్ట్రంలో ఎక్కడా మంచినీటి సమస్య రాకూడదా

**భగీరథా ద్వారా ముందాస్తు చర్యలు తీసుకోవాలి**

**15 రోజులకోమారు స్వయంగా సమిక్ష చేపడతా**

**అధికారులను ఆదేశించిన మంత్రి సీతక్క**



హైదారాబాద్,జులై 25 : దేశవ్యాప్తంగా ఎల్ నీనో పరిస్థితులు నెలకొన్నాయని, ఆ ప్రభావం తెలంగాణ రాష్ట్రంపై కూడా ఉందాని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క తెలిపారు. రాబోయే వేసవి పరిస్థితులు , నీటి ఎద్దాడిని దృష్టిలో ఉంచుకుని మిషన్ భగీరథా అధికారులు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు. రాబోయే వందా రోజుల పాటు రాష్ట్రంలో ఎక్కడా తాగునీటి కొరత రాకుండా ముందాస్తు చర్యలు చేపడుతున్నామని, నీటి సరఎతిరాపై ప్రతి 15 రోజులకు ఒకసారి తాను స్వయంగా సమీక్ష నిర్వహిస్తానని స్పష్టం చేశారు. విధుల పట్ల అశ్రద్ధా లేదా అలసత్వం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సదాుపాయానికి మొదాటి ప్రాధాన్యత ఇవ్వాలని కేంద్రా ప్రభుత్వ గైడ్‌లైన్స్ కూడా ఉన్నాయని మంత్రి గుర్తుచేశారు. గ్రామాల్లో ఎక్కడైనా అత్యవసరంగా తాగునీటి సమస్య తలెత్తితే 16వ ఆర్థిక సంఎతుం నిధులను ఉపయోగించి ప్రత్యామ్నాయ సరఎతిరా ఏర్పాట్లు చేయాలని సూచించారు. స్థానిక నీటి వనరులను మరింత మెరుగుపరచాలని, నిరుపయోగంగా ఉన్న బోర్వెల్స్‌కు వెంటనే మరమ్మతులు చేసి సిద్ధాంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో సమస్యలున్న గ్రామాలను గుర్తించి, వారం రోజుల్లోగా ప్రత్యామ్నాయ ప్రణాళికలు రూపొందించాలని స్పష్టం చేశారు. మండలాల వారీగా అధికారులు నిరంతరం తనిఖీలు చేపట్టాలని, ఎక్కడా సరఎతిరాలో అంతరాయం లేకుండా చూడాలని మంత్రి ఆదేశించారు. ఏదైనా పైప్‌లైన్ లీకేజీలు లేదా రిపేర్ల కారణంగా ఒక రోజు నీటి సరఎతిరా నిలిచిపోతే, ఆ విషయాన్ని గ్రామస్తులకు ముందాగానే సమాచారం అందించాలని సూచించారు. దీనివల్ల ప్రజలు ముందాస్తుగా నీటిని నిల్వ చేసుకుని సిద్ధాంగా ఉండే అవకాశం ఉ ంటుందాన్నారు. ఎల్ నీనో తీవ్రత దృష్ట్యా మిషన్ భగీరథా ఇంజనీర్లు , అసిస్టెంట్ ఇంజనీర్లు మరింత జవాబ ుదారీతనంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. మిషన్ భగీరథాతో ఇంకా అనుసంధానం కాని ఆదివాసీ, గిరిజన గ్రామాల్లో ఏఈలు స్వయంగా పర్యటించి వారం రోజుల్లో నివేదిక సమర్పించాలని సీతక్క ఆదేశించారు. ప్రతి మండలంలో ఏఈలు స్థానిక సర్పంచ్‌లతో సమావేశమై మంచినీటి సరఎతిరా తీరుపై సమీక్షించాలని చెప్పారు. గతంలో కూడా ఎల్ నీనో పరిస్థితులు ఉన్నప్పటికీ సమర్థవంతంగా పనిచేసి నీటి ఎద్దాడి లేకుండా చూశామని, ఇప్పుడు కూడా అదే పట్టుదాలతో పనిచేయాలని కోరారు. 'జలసిరి' కార్యక్రమాన్ని విజయవంతం చేస్తూ వర్షపు నీటిలోని ప్రతి బొట్టునూ ఒడిసిపడితే భవిష్యత్తులో ఇలాంటి తాగునీటి సమస్యలను శాశ్వతంగా అధిగమించవచ్చని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

## ఎల్‌నినోతో రైతులకు అండగా నిలవండి

**డ్రిప్ ఇరిగేషన్‌కు ప్రోత్సహించండి.. మైక్రో ఇరిగేషన్ కంపెనీలకు మంత్రి తుమ్మల సూచన**

హైదరాబాద్,జూలై25 : ఎల్-నినో సమయంలో రైతులకు అండగా నిలవాలని మైక్రో ఇరిగేషన్ కంపెనీలకు మంత్రి తుమ్మల పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎల్-నినో సవాళ్లకు డ్రిప్, తుంపర సేద్యమే పరిష్కార మార్గమని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ సచివాలయంలో మైక్రో ఇరిగేషన్ కంపెనీలతో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమావేశమయ్యారు. డ్రిప్ వ్యవస్థల ఏర్పాటును వేగవంతం చేయాలని ఆ కంపెనీలకు మంత్రి సూచించారు. పెండింగ్‌లో ఉన్న డ్రిప్ పనులకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. బీఎంఎస్, బీఓక్యూలను పూర్తి చేసి వెంటనే అనుమతుల కోసం పంపాలని ఆదేశించారు. క్షేత్రస్థాయి పరిశీలన, పరిపాలనా అనుమతుల్లో జాప్యానికి తావివ్వొద్దని మంత్రి తుమ్మల సూచించారు. డ్రిప్ వ్యవసాయ పద్ధతిలో తక్కువ నీరు, విద్యుత్ ఉపయోగించి అధిక దిగుబడి సాధించవచ్చని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. పంటల వైవిధ్యీకరణకు మైక్రో ఇరిగేషన్ కీలకమని అన్నారు. ఆయిల్‌పామ్ సాగుకు డ్రిప్ సదుపాయాలను వెంటనే కల్పించాలని మైక్రో ఇరిగేషన్ కంపెనీలకు హుకుం జారీ చేశారు. అవగాహన కార్యక్రమాల్లో ఆయా కంపెనీలు తప్పనిసరిగా పాల్గొనాలని, పెండింగ్ బిల్లుల చెల్లింపునకు కృషి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. గత రెండేళ్లలో మైక్రో ఇరిగేషన్ కంపెనీలకు కాంగ్రెస్ ప్రభుత్వం రూ.400 కోట్లు చెల్లించిందని ఈ సందర్భంగా వెల్లడించారు. కంపెనీల పనితీరుపై జిల్లాల వారీగా నిరంతర సమీక్ష నిర్వహిస్తామని పేర్కొన్నారు. సూక్ష్మ సాగునీటి విస్తరణలో దేశానికి తెలంగాణ ఆదర్శంగా నిలవాలని మంత్రి తుమ్మల ఆకాంక్షించారు.

## జిల్లాలో విష జ్వరాలకు ఇద్దరు చిన్నారుల మృతి

జగిత్యాల,జూలై25: జిల్లాలోని పొరండ్ల గ్రామంలో విషజ్వరాలు ఆందోళన కలిగిస్తున్నాయి. గ్రామంలో విషజ్వరాల బారిన పడి ఇద్దరు చిన్నారులు మృతి చెందడం స్థానికంగా విషాదాన్ని నింపింది. విషజ్వరంతో బాధపడుతున్న హరిస్మిత(6) అనే చిన్నారి.. చికిత్స పొందుతూ మృతి చెందింది. శుక్రవారం వరుణ్ తేజ(6) అనే చిన్నారి కూడా విషజ్వరం బారిన పడి ప్రాణాలు కోల్పోయాడు. వైరల్ ఫీవర్ కారణంగానే చిన్నారులు మరణించినట్లు వైద్యులు ప్రాథమికంగా నిర్ధారించారు. ఇద్దరు చిన్నారుల మృతిలో వైద్యారోగ్య శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. పొరండ్ల గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. వైద్య సిబ్బంది గ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్లి ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. జ్వరం, వాంతులు, విరేచనాలు వంటి లక్షణాలు ఉంటే వెంటనే ఆస్పత్రికి వెళ్లాలని వైద్య సిబ్బంది సూచిస్తున్నారు. జిల్లాలో పరిస్థితిపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తున్నట్లు తెలిపారు.





# సింహాచలం గిరి ప్రదక్షిణకు సర్వం సిద్ధం

## భక్తుల సౌకర్యార్థం పటిష్ట ఏర్పాట్లు.. భక్తుల సేవలో 5 వేల మంది సిబ్బంది.. 28, 29 తేదీల్లో గిరి ప్రదక్షిణ

విశాఖపట్నం, జూలై 25: సింహాచలంలో ఈ నెల 28, 29 తేదీల్లో జరగనున్న 32 కిలోమీటర్ల గిరి ప్రదక్షిణకు 5 నుంచి 6 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని, వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు హోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. జిల్లా కలెక్టరేట్‌లో సమీక్ష అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. వివిధ శాఖలకు చెందిన 5 వేల మంది ఉద్యోగులు భక్తుల సేవలో నిమగ్నమవుతారని వెల్లడించారు. జూలై 28న ఉదయం తొలిపావంచా వద్ద భక్తులు ప్రదక్షిణ ప్రారంభించనున్నారని, మధ్యాహ్నం 2 గంటలకు స్వామివారి రథం బయలుదేరుతుందని చెప్పారు. భక్తుల సౌకర్యార్థం మార్గమంతటా 28 సహాయ కేంద్రాలు, 7 ప్రత్యేక కంట్రోల్ రూములు, రద్దీ నియంత్రణకు 50 క్యూ లైన్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కూటాతె, గిరి ప్రదక్షిణ ప్రభావం ఉండే నాలుగు మండలాల (గోపాలపట్నం, చినగదిలి, సీతమ్మధార, పెందుర్తి) పరిధిలోని 221 పాఠశాలలు, కళాశాలలకు 28న స్థానిక సెలవు ప్రకటించారు.

**వైద్యం, పారిశుద్ధ్యం, తాగునీరు మరియు సముద్ర స్నానాల వద్ద భద్రత**

భక్తుల ఆరోగ్య రక్షణకు గిరి ప్రదక్షిణ మార్గంలో 31 వైద్య శిబిరాలు, 22 అంబులెన్సులు, మొబైల్ వైద్య బృందాలను అందుబాటులో ఉంచుతున్నారు. నిరంతర నీటి సరఫరా కోసం 115 వాటర్ పాయింట్లు, వాటర్ బబుల్స్, ప్యాకెట్లు సిద్ధం చేయడంతో పాటు 595 తాత్కాలిక మరుగుదొడ్లను ఏర్పాటు చేస్తున్నారు. పరిసరాల పరిశుభ్రతకు ప్రత్యేక పారిశుద్ధ్య సిబ్బందిని నియమించారు. విశేషంగా అప్పుఘర్, జోడుగుళ్లపాలెం వద్ద సముద్ర స్నానాలు చేసే భక్తుల భద్రత కోసం మత్స్యశాఖ ఆధ్వర్యంలో 3 షిఫ్టుల్లో 90 మంది నిపుణులైన ఈతగాళ్లను మోహరిస్తున్నారు. రవాణా సౌకర్యార్థం 28, 29 తేదీల్లో తగినన్ని ఆర్టీసీ బస్సులు నడపనున్నారని, 29న కొండపై నుంచి దిగువకు భక్తులను ఉచితంగా తరలించేందుకు దేవస్థానం బస్సులతో పాటు 50 ఆర్టీసీ బస్సులను కేటాయించినట్లు హోం మంత్రి వివరించారు.

**కమాండ్ కంట్రోల్ పర్యవేక్షణలో పటిష్ట భద్రత మరియు ట్రాఫిక్ మళ్లింపులు**

భద్రత కోసం 2,700 మంది పోలీసు సిబ్బందితో పాటు 115 తాత్కాలిక సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తారు. అగ్నిప్రమాదాల నివారణకు 192 ఫైర్ పరికరాలు, చిన్న పిల్లలు, వృద్ధులు తప్పిపోకుండా ఆర్‌ఎఫ్ఐడీ ట్యాగింగ్ సదుపాయం కల్పిస్తున్నారు. భక్తుల రాకపోకలకు ఆటంకం కలగకుండా 28వ తేదీ ఉదయం 7 గంటల నుంచి 29వ తేదీ మధ్యాహ్నం వరకు హనుమంతవాక, శొంత్యాం, వేపగుంట, గోపాలపట్నం మార్గాల్లో భారీ వాహనాలు, లారీల రాకపోకలను నియంత్రించనున్నారు. శ్రీకాకుళం, విజయనగరం వైపు నుంచి వచ్చే వాహనాలను ఆనందపురం, సబ్బవరం, లంకెలపాలెం హైవే మీదుగా మళ్లిస్తున్నారు. ప్రభుత్వ యంత్రాంగం కల్పిస్తున్న ఈ సదుపాయాలను సద్వినియోగం చేసుకుంటూ, అధికారుల సూచనలు పాటించి గిరి ప్రదక్షిణను విజయవంతం చేయాలని హోం మంత్రి భక్తులను కోరారు.

## ఫస్ట్ ఎయిడ్, సీపీఆర్‌పై విద్యార్థులకు అవగాహన

నరసరావుపేట, జూలై 25: స్థానిక ఈశ్వర్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో విద్యార్థులకు "ప్రథమ చికిత్స--ప్రాణ రక్షణ (ఖీఱతీ-ూఱ ఎ జూ=)" అంశంపై ఒకరోజు అవగాహన సదస్సు నిర్వహించారు. అత్యవసర పరిస్థితుల్లో సమయానికి అందించే ప్రథమ చికిత్స ప్రాణాలను కాపాడగలదనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో పాల్గొన్న వైద్య నిపుణురాలు డాక్టర్ భార్గవి రోడ్డు ప్రమాదాలు, గుండెపోటు, పాముకాటు, అగ్నిప్రమాదాలు వంటి సమయాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రత్యక్ష ప్రదర్శన (డెమో) ద్వారా వివరించారు. ప్రమాదం జరిగిన వెంటనే వచ్చే 'గోల్డెన్ అవర్'లో సరైన ప్రథమ చికిత్స లేదా సీపీఆర్ అందించడం ద్వారా బాధితులను కాపాడుకోవచ్చని, గుండెపోటు సమయంలో సీపీఆర్ చేసే విధానం, రక్తస్రావ నివారణ చర్యలను విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా స్పష్టం చేశారు.

**సాంకేతిక విద్యతో పాటు సేవా భావం, లైఫ్ సేవింగ్ స్కిల్స్ అవసరం**

ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. నాగమల్లేశ్వరరావు, కరస్పాండెంట్ షేక్ కరీం మొహిద్దీన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ షేక్ మస్తాన్ షరీఫ్ మాట్లాడుతూ విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలతో పాటు సామాజిక బాధ్యతను, మానవీయ విలువలను అలవరచుకోవాలని సూచించారు. ప్రథమ చికిత్సపై అవగాహన ప్రతి ఒక్కరికీ అవసరమని, ప్రతి ఇంజనీరింగ్ విద్యార్థి ఇలాంటి లైఫ్ సేవింగ్ స్కిల్స్‌ను నేర్చుకుని సమాజానికి ఉపయోగపడాలని ఆకాంక్షించారు.

# ఎర్రకాలువ ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం

**40 ఏళ్ల కల సాకారం : మంత్రి కందుల దుర్గేష్**

**51 లక్షలతో సింగవరం వద్ద షట్టర్ల నిర్మాణం పరిశీలన**



నిడదవోలు, జూలై 25: నియోజకవర్గంలో దశాబ్దాలుగా రైతాంగాన్ని వేధిస్తున్న ఎర్రకాలువ ముంపు సమస్యకు కూటమి ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపే దిశగా వేగంగా అడుగులు వేస్తోందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. శనివారం నిడదవోలు మండలం సింగవరం గ్రామం వద్ద వరద నష్ట నివారణ (ఖీఱ=) పనుల్లో భాగంగా రూ.51 లక్షల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన ఫ్లాప్ షట్టర్లను ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కొండాలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి మాట్లాడుతూ.. 40 ఏళ్ల నాటి సమస్యకు ముగింపు ప పలుకుతూ, చానల్ 26.05 కి.మీ వద్ద రూ.19 లక్షలు, 27.575 కి.మీ వద్ద రూ.32 లక్షలతో ఈ షట్టర్లను బిగించామని వివరించారు. ఈ నిర్మాణాల వల్ల సింగవరం, తాళ్లపాలెం, శెట్టిపేట పరిధిలోని 2,400 ఎకరాల ఆయకట్టుకు నీటి ప్రవాహ మార్గం సుగమమై, పంటల్లోకి వరద నీరు వెనక్కి తన్నకుండా రక్షణ లభిస్తుందని తెలిపారు. తమ చిరకాల వాంఛను నెరవేర్చినందుకు నియోజకవర్గ రైతాంగం మంత్రి దుర్గేష్‌కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఎర్రకాలువ ముంపునకు శాశ్వత పరిష్కారం కోసం ఇప్పటికే రూ.295 కోట్లతో సమగ్ర కార్యాచరణ సిద్ధం చేసి సీఎం నారా చంద్రబాబు నాయుడి దృష్టికి తీసుకెళ్లినట్లు మంత్రి వెల్లడించారు. అలాగే రూ.1.8 కోట్ల ఎఫ్‌డీఆర్ నిధులతో గట్ల పటిష్టత, బ్రీచ్ క్లోజింగ్ పనులు కూడా ప్రారంభమయ్యాయని పేర్కొన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని విమర్శిస్తూ, కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. పండించిన ధాన్యం కొనుగోలు చేసి 24 గంటల్లోనే నగదు జమా చేయడం, 'అన్నదాత సుఖీభవ' ద్వారా ఏడాదికి రూ.20,000 పెట్టుబడి సాయం అందిస్తూ రైతులకు అండగా నిలుస్తున్నామని చెప్పారు. రైతన్నల ముఖాల్లో చిరునవ్వు చూడటమే తమ ప్రభుత్వ ధ్యేయమని పేర్కొంటూ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లకు మంత్రి కందుల దుర్గేష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

**అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతమే కూటమి ప్రభుత్వ ధ్యేయం**

చిన్నారులకు బలవర్ధకమైన పోషకాహారంతో పాటు నాణ్యమైన ప్రాథమిక విద్యను అందిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాల స్థితిగతులను మెరుగుపరిచి, వాటిని బలోపేతం చేయడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. శనివారం నిడదవోలులోని క్యాంపు కార్యాలయంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని, నియోజకవర్గంలోని 211 అంగన్‌వాడీ కేంద్రాలకు ఇండక్షన్ స్టవ్‌లు, వంట పాత్రలతో కూడిన కిట్లను అందజేయడంతో పాటు టీచర్లు, ఆయాలకు నూతన యూనిఫామ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిడదవోలు మండలంలో 83, పెరవలిలో 65, ఉండ్రాజవరంలో 63 సెంటర్లకు ఈ సామగ్రిని అందజేశారు. వంట ప్రక్రియను వేగవంతం చేసి, ఇంధనాన్ని ఆదా చేయడంతో పాటు సిబ్బంది శ్రమను తగ్గించేందుకే ఈ ఆధునిక కిట్లను అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు.

**చిన్నారుల సమగ్ర ఆరోగ్యం, నాణ్యమైన విద్యే లక్ష్యం**

గత ప్రభుత్వ హయాంలో అంగన్‌వాడీ వ్యవస్థ పూర్తిగా కుంటుపడిందని విమర్శించిన మంత్రి దుర్గేష్, కూటమి ప్రభుత్వం వచ్చాక ఈ ప్రాథమిక విద్యా కేంద్రాలను తిరిగి పట్టాలెక్కిస్తోందని పేర్కొన్నారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల పిల్లలు పోషకాహార లోపంతో బలహీనపడకూడదనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. పిల్లల ఆరోగ్యం మెరుగ్గా ఉన్నప్పుడే వారి చదువు బాగుంటుందని, అందుకే విద్య, వైద్య రంగాలకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని పునరుద్ఘాటించారు. ప్రాథమిక స్థాయి నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులకు పౌష్టికాహారంతో కూడిన మధ్యాహ్న భోజన పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తూ, యూనిఫామ్‌లను కూడా సకాలంలో అందజేస్తున్నామని మంత్రి దుర్గేష్ వివరించారు.

# కాపుల హక్కుల కోసం పోరాడిన మహానేత ముద్రగడ్డ

**ప్రభుత్వ విప్ బొండా ఉమా.. గుంటూరులో కాపు జేఏసీ ఆధ్వర్యంలో ముద్రగడ్డ పద్మనాభం సంస్మరణ సభ**




గుంటూరు, జూలై 25: కాపు సామాజిక వర్గ హక్కులు, ఆత్మగౌరవం మరియు అభ్యున్నతి కోసం జీవితాంతం అహర్నిశలు పోరాడిన మహానేత ముద్రగడ్డ పద్మనాభం అని, ఆయన మరణం కాపు జాతికి తీరని లోటని ప్రభుత్వ విప్, విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం గుంటూరులో కాపు జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన ముద్రగడ్డ పద్మనాభం సంస్మరణ సభలో ఆయన పాల్గొని, పార్టీలకు అతీతంగా ప్రజాప్రతినిధులతో కలిసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ.. ముద్రగడ్డ గారు మంత్రిగా, ఎంపీగా, ఎమ్మెల్యేగా అనేక పదవులు నిర్వహించినప్పటికీ, వ్యక్తిగత ప్రయోజనాల కంటే సమాజ హితానికే ప్రాధాన్యతనిచ్చిన గొప్ప నాయకుడని కొనియాడారు.

కాపు రిజర్వేషన్లు, విద్యా అవకాశాలు, రాజకీయ ప్రాధాన్యత, సామాజిక న్యాయ సాధన కోసం ముద్రగడ్డ చేసిన పోరాటాలు, త్యాగాలు భావితరాలకు ఆదర్శంగా నిలుస్తాయని ఎమ్మెల్యే బొండా ఉమా గుర్తుచేశారు. కాపు సామాజిక వర్గానికి సంబంధించిన న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం మరియు పార్టీ అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లేందుకు తన వంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య పద్ధతిలో, శాంతియుతంగా హక్కుల సాధన కోసం అందరూ ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అంతేకాకుండా, త్వరలోనే విజయవాడ నగరం నడిబొడ్డున మహానేత ముద్రగడ్డ పద్మనాభం విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఈ సందర్భంగా వెల్లడించారు.

# రూ.40.32 లక్షలతో ఎస్సీ హాస్టళ్ల అభివృద్ధి: మంత్రి కందుల దుర్గేష్

**కానూరులో సాంఘిక సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు నిత్యావసర కిట్లు పంపిణీ**



నిడదవోలు, జూలై 25: సమాజంలో పేదరికాన్ని జయించి ఉన్నత స్థానాలకు ఎదగడానికి చదువు ఒక్కటే శక్తివంతమైన ఆయుధమని, విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం నింపడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. శనివారం పెరవలి మండలం కానూరులోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కానూరు, ఉండ్రాజవరం, ఖండవల్లి, సమిశ్రగూడెం తదితర హాస్టళ్ల విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు, టవల్స్, నైట్ డ్రస్సులు, స్వెటర్లు, బెడ్ షీట్లు మరియు మెటీరియల్ కిట్లను మంత్రి స్వయంగా అందజేశారు. ఆర్థిక లేమి కారణంగా దళిత, వెనుకబడిన వర్గాల పిల్లలు చదువుకు దూరం కాకూడదనే ఉద్దేశంతోనే సాంఘిక సంక్షేమ హాస్టళ్ల నిర్వహణను ప్రభుత్వం మరింత పటిష్టం చేస్తోందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. హాస్టళ్ల మౌలిక వసతులకు ప్రాధాన్యం.. త్వరలోనే ప్రత్యేక సమీక్షా సమావేశం నియోజకవర్గంలోని ఎస్సీ హాస్టళ్ల అభివృద్ధి కోసం సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామితో మాట్లాడి రూ.40.32 లక్షల నిధులు మంజూరు చేయించినట్లు మంత్రి దుర్గేష్ వెల్లడించారు. ఇందులో భాగంగా సమిశ్రగూడెం హాస్టల్‌కు రూ.22.15 లక్షలు, కానూరు హాస్టల్‌కు రూ.12 లక్షలు, ఖండవల్లి ప్రీమెట్రిక్ బాయ్స్ హాస్టల్‌కు రూ.6.17 లక్షలు కేటాయించి మౌలిక వసతుల కల్పన, మరమ్మత్తు పనులు చేపడుతున్నామని తెలిపారు. త్వరలోనే నిడదవోలు నియోజకవర్గ పరిధిలోని అన్ని సాంఘిక సంక్షేమ హాస్టళ్ల పనితీరుపై అధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించి, నూతన భవనాలు, అదనపు వసతుల కల్పనకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తామన్నారు. విద్యార్థులు ఆత్మన్యూనతా భావాన్ని వీడి క్రమశిక్షణతో చదివి ఐఏఎస్, ఐపీఎస్‌లుగా ఎదగాలని, కూటమి ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తుకు పూర్తి అండగా ఉంటుందని పిలుపునిచ్చారు.



## మిషన్ శక్తిశాట్‌కు ఎంపికైన విద్యార్థిని జెస్సీకి మంత్రి కందుల దుర్గేష్ అభినందనలు

నిడదవోలు, జూలై 25: భారత ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న "మిషన్ శక్తిశాట్" (గ్లోబల్ ఆల్ గర్ల్స్ లూనార్ క్యూబ్ శాట్ మిషన్) కు తూర్పుగోదావరి జిల్లా ధవళేశ్వరం బాలికోన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థిని కందుల జెస్సీ ఎంపిక కావడం పట్ల రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ హర్షం వ్యక్తం చేశారు. శనివారం రాజమహేంద్రవరంలోని క్యాంపు కార్యాలయంలో తనను కలిసిన జెస్సీని మంత్రి శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా 21 మంది విద్యార్థినులు ఎంపికవ్వగా, ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న జెస్సీ ఒక్కరే ఎంపిక కావడం రాష్ట్రానికే గర్వకారణమని, ఆమె ప్రయాణం ఎంతో మందికి ఆదర్శనీయమని కొనియాడారు. శాటిలైట్ రూపకల్పన శిక్షణ మరియు పర్యటన నిమిత్తం జెస్సీకి అవసరమైన ఉచిత విమాన టికెట్లు, స్మార్ట్ మొబైల్, వసతి సౌకర్యాలను ప్రభుత్వం తరఫున ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిన మంత్రి, ఆమె భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించి రాష్ట్రానికి మంచి పేరు తేలాలని ఆకాంక్షించారు.



## కలలకు రెక్కలు' కార్యక్రమంలో హోంమంత్రి అనిత

**భోగాపురం ఎయిర్‌పోర్టుతో కొత్త అధ్యాయం**

**శాంతి, అభివృద్ధికి ప్రతీకగా పావురాల ఎగురవేత.. శంషాబాద్ స్థాయి-ఎలో అత్యాధునిక నిర్మాణం**

పాయకరావుపేట, జూలై 25: పాయకరావుపేటలో నిర్వహించిన 'కలలకు రెక్కలు' కార్యక్రమంలో రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత పాల్గొని, శాంతి మరియు అభివృద్ధికి ప్రతీకగా పావురాలను ఎగురవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం అందుబాటులోకి రానుండటంతో ఉత్తరాంధ్ర అభివృద్ధి దిశగా ఒక నూతన అధ్యాయం ప్రారంభమవుతుందని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం తరహాలోనే అత్యాధునిక సదుపాయాలతో భోగాపురం ఎయిర్‌పోర్టును నిర్మించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహాన్ని నింపారు.

**ప్రధాని చేతుల మీదుగా ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు**

ఆగస్టు 1వ తేదీన భారత ప్రధానమంత్రి చేతుల మీదుగా ఈ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రారంభించనున్నట్లు హోంమంత్రి అనిత వెల్లడించారు. ఉత్తరాంధ్ర పారిశ్రామిక, వాణిజ్య, పర్యాటక రంగాలకు భోగాపురం ఎయిర్‌పోర్టు సరికొత్త ఊపునిస్తుందని, ఇది రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఒక చారిత్రాత్మక ప్రాజెక్ట్‌గా నిలిచిపోతుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. రాబోయే ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి, ఉత్తరాంధ్ర కలలను సాకారం చేసిన ప్రధానమంత్రికి తమ కృతజ్ఞతలు తెలియజేయాలని మంత్రి వంగలపూడి అనిత పిలుపునిచ్చారు.



## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న బొండా ఉమ

**బీ-ఫారం పట్టాదారులకు ఉచిత రిజిస్ట్రేషన్ పట్టాల అందజేత**

విజయవాడ, జూలై 25: ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడమే తమ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని, అందులో భాగంగానే బీ-ఫారం పట్టాదారులకు ఇచ్చిన మాట ప్రకారం రిజిస్ట్రేషన్లు పూర్తి చేసి పట్టాలు అందజేస్తున్నామని ప్రభుత్వ విప్, విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు స్పష్టం చేశారు. శనివారం సాయంత్రం విజయవాడ బి.ఆర్.టి.ఎస్ (దీ=ూ) రోడ్డులోని ఎమ్మెల్యే కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో నేతాజీ కాలనీ, పి.వి. నరసింహారావు రోడ్, తుంగం రాములు వీధి ప్రాంతాలకు చెందిన లబ్ధిదారులకు ఆయన స్వయంగా రిజిస్ట్రేషన్ పట్టాలను పంపిణీ చేశారు. తొలి విడతగా ప్రతి డివిజన్ నుంచి ఒక్కొక్కరి చొప్పున ముగ్గురికి ఈ రిజిస్ట్రేషన్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసి పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ.. నియోజకవర్గ పరిధిలోని బీ-ఫారం పట్టాదారులందరికీ దశలవారీగా ఉచితంగా రిజిస్ట్రేషన్లు పూర్తి చేసి, శాశ్వత హక్కులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. దశాబ్దాలుగా ఉన్న భూ సమస్యలను పరిష్కరించి ప్రతి పేద కుటుంబానికి న్యాయం చేయడానికే తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. భవిష్యత్తులోనూ ప్రజా సమస్యల పరిష్కారమే పరమావధిగా పనిచేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 29వ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొంగితల లక్ష్మీపతి, స్థానిక నాయకులు సింగం వెంకన్న, పీవీఆర్, 1వ డివిజన్ అధ్యక్షుడు కొమ్మినేని సురేష్ తదితరులు పాల్గొన్నారు.

వయ్యారి చిత్రం



నిక్కీ తంబోలి



# సక్సెస్ టాక్‌లో చెన్నై లవ్ స్టోరీ

టాలీవుడ్‌లో తాజాగా విడుదలైన ప్రేమకథా చిత్రాల్లో 'చెన్నై లవ్ స్టోరీ' ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటోంది. యంగ్ హీరో కిరణ్ అబ్బవరం, నటి శ్రీ గౌరీ ప్రియా జంటగా నటించిన ఈ చిత్రానికి దర్శకుడు రవి నంబూరి దర్శకత్వం వహించారు. జాతీయ అవార్డు గ్రహీత సాయి రాజేష్ అందించిన కథతో తెరకెక్కిన ఈ సినిమా విడుదలకు ముందే మంచి అంచనాలు ఏర్పరుచుకోగా, ప్రీమియర్ షోల నుంచే ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందనను సొంతం చేసుకుంది. ప్రేమ, భావోద్వేగాలు, కుటుంబ అనుబంధాల నేపథ్యంలో రూపొందిన ఈ సినిమా మొదటి షో నుంచే పాజిటివ్ టాక్‌ను అందుకుంది. ముఖ్యంగా కిరణ్ అబ్బవరం నటన, శ్రీ గౌరీ ప్రియా సహజమైన అభినయం, భావోద్వేగ సన్నివేశాలు ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయని సినీ అభిమానులు సోషల్ మీడియాలో అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ప్రముఖ టికెటింగ్ ప్లాట్‌ఫామ్ బుక్‌మైషోలో విడుదలైన మొదటి రోజే 1.5 లక్షలకు పైగా టికెట్లు అమ్ముడుపోవడం విశేషంగా మారింది. విడుదల రోజునే ఇంత భారీ స్థాయిలో టికెట్ సేల్స్ నమోదు కావడం సినిమా క్రేజ్‌ను ప్రతిబింబిస్తోందని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. ఈ చిత్రానికి సంగీత దర్శకుడు మణిశర్మ అందించిన పాటలు, నేపథ్య సంగీతం మరో ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. భావోద్వేగ సన్నివేశాలను మరింత బలంగా నిలబెట్టడంలో ఆయన సంగీతం కీలక పాత్ర పోషించిందని ప్రేక్షకులు అభిప్రాయపడుతున్నారు. తొలి రోజు స్పందనను బట్టి చూస్తే, 'చెన్నై లవ్ స్టోరీ' కిరణ్ అబ్బవరం కెరీర్‌లో మరో విజయవంతమైన చిత్రంగా నిలిచే అవకాశాలు కనిపిస్తున్నాయి. 'చెన్నై లవ్ స్టోరీ' చిత్ర బృందం నిర్వహించిన సక్సెస్ మీట్ లో సిబ్బంది మాటలు హైలైట్‌గా నిలిచాయి. హీరోయిన్ శ్రీ గౌరీ ప్రియ, నిర్మాతలు ధీరజ్ మొగిల్నేని, ఎస్‌కేఎన్ తమ అనుభవాలను పంచుకుంటూ సినిమాపై ప్రేక్షకులు చూపిస్తున్న ఆదరణకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా హీరోయిన్ శ్రీ గౌరీ ప్రియ మాట్లాడుతూ.. తన జీవితంలో ఇది ఎంతో ప్రత్యేకమైన విజయమని చెప్పారు. సినిమా విడుదలైనప్పటి నుంచి తన ఫోన్ నిరంతరం మోగుతూనే ఉందని, చాలామంది మీ అమ్మ ఉండి ఉంటే చాలా సంతోషించేదని చెబుతున్నారని వెల్లడించారు. అయితే తన అమ్మ ఎక్కడ ఉన్నా తన విజయాన్ని చూస్తూనే ఉంటుందని తాను నమ్ముతున్నానని ఆమె ఎమోషన్ అయ్యారు. ఒక తెలుగు అమ్మాయిగా కంటెంట్ ఉన్న పాత్రలో నటించే అవకాశం రావడం తన అదృష్టమని అన్నారు.నిర్మాత ధీరజ్ మొగిల్నేని మాట్లాడుతూ.. సంగీత దర్శకుడు మణిశర్మ అందించిన పాటలు, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ సినిమాకు ప్రాణం పోశాయని చెప్పారు. అనంత శ్రీరామ్ రాసిన సాహిత్యం కూడా చిత్రానికి మరో బలమైందన్నారు. చిన్నారుల నుంచి పెద్దల వరకు అన్ని వయసుల మహిళలు సినిమాను విశేషంగా ఆదరిస్తున్నారని వెల్లడించారు. గౌరీ ప్రియ పాత్ర కోసం ప్రాణం పెట్టి నటించిందని, అందుకే ఇప్పుడు ఆమెకు అంతటి ప్రశంసలు వస్తున్నాయని చెప్పారు. హీరో కిరణ్ అబ్బవరాన్ని నిజమైన నిర్మాతల హీరోగా అభివర్ణిస్తూ, షూటింగ్ విషయంలో ఎప్పుడూ సహకరించారని వెల్లడించారు.



# మెగా 158లో డాక్టర్ భద్రం కీలక రోల్



చిరును కలిసి కృతజ్ఞతలు తెలిపిన సోము వీర్రాజు

మెగాస్టార్ చిరంజీవి కొత్త ప్రతిభను ప్రోత్సహించడంలో ఎప్పుడూ ముందుంటారనే విషయం మరోసారి చర్చనీయాంశమైంది. దర్శకుడు బాబీ తెరకెక్కిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం మెగా158 లో ప్రముఖ హాస్యనటుడు డాక్టర్ భద్రంకు కీలక పాత్ర దక్కడం ఇప్పుడు సినీ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఈ సందర్భంగా ఏపీ బీజేపీ నేత, ఎమ్మెల్సీ సోము వీర్రాజు స్వయంగా చిరంజీవిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు.డాక్టర్ భద్రం తన అల్లుడు కావడంతో, ఆయనకు ఇలాంటి మంచి అవకాశం కల్పించినందుకు చిరంజీవికి వ్యక్తిగతంగా ధన్యవాదాలు తెలిపినట్లు సోము వీర్రాజు వెల్లడించారు. ఈ భేటీకి సంబంధించిన ఫొటోలు, వివరాలను సోషల్ మీడియా ద్వారా పంచుకోవడంతో అవి ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. ఈ సందర్భంగా సోము వీర్రాజు మాట్లాడుతూ, కొత్త నటీనటులకు అవకాశాలు కల్పిస్తూ వారి ప్రతిభను వెలుగులోకి తీసుకురావడంలో చిరంజీవి ఎప్పుడూ ముందుంటారని కొనియాడారు. కళాకారులను ప్రోత్సహించే ఆయన విశాల హృదయం ఎంతోమందికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.ఇదిలా ఉంటే, 'వాల్తేరు వీరయ్య' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత చిరంజీవి?బాబీ కాంబినేషన్‌లో వస్తున్న మెగా158 పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. కేవీఎన్ ప్రొడక్షన్స్ నిర్మిస్తున్న ఈ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ ప్రస్తుతం శరవేగంగా చిత్రీకరణ జరుపుకుంటోంది.ఈ చిత్రంలో డాక్టర్ భద్రంకు కథలో ప్రాధాన్యం ఉన్న పాత్ర లభించినట్లు సమాచారం. కమెడియన్‌గా ఇప్పటికే మంచి గుర్తింపు సంపాదించిన భద్రం, మెగాస్టార్‌తో కలిసి నటించే అవకాశం తన కెరీర్‌లో మరో కీలక మైలురాయిగా నిలవనుంది. ముఖ్యంగా 'ప్రతి రోజూ పండగే' చిత్రంలో తన కామెడీ టైమింగ్‌తో ప్రేక్షకులను ఆకట్టుకున్న డాక్టర్ భద్రం, ఇప్పుడు చిరంజీవితో స్క్రీన్ షేర్ చేసుకోనుండటంతో ఆయన పాత్ర ఎలా ఉండబోతుందన్న ఆసక్తి అభిమానుల్లో నెలకొంది. మెగా158 లో చిరంజీవి మరోసారి పవర్‌ఫుల్ మాస్ అవతార్‌లో కనిపించనున్నారని, దర్శకుడు బాబీ తనదైన శైలిలో కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారని టాలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి.

## సౌండ్ ఇంజనీర్‌గా వస్తోన్న నారా రోహిత్



కథానాయకుడు నారా రోహిత్ జోరుమీదున్నారు. ఒకప్పుడు వైవిధ్యమైన కథలు, పాత్రలు ఎంచుకుని అలరించేవారు. ఆయన నుంచి సినిమా వస్తుందంటే ఏదో కొత్తదనం ఉందనే భావన ప్రేక్షకులకు కలిగేది. అయితే, కొంతకాలం విరామం తీసుకున్న నారా రోహిత్ గతేడాది 'భైరవం', 'సుందరకాండ' చిత్రాలతో మళ్లీ ట్రాక్‌లోకి వచ్చారు. ఇప్పుడు మరోసారి వరుస చిత్రాలతో అలరించడానికి సిద్ధమయ్యారు. ఆయన పుట్టినరోజు సందర్భంగా కొత్త సినిమాల కబుర్లు పంచుకుంటున్నారు. రామ్ గన్నీ దర్శకత్వంలో రోహిత్ ఓ సినిమాలో నటిస్తున్నారు. దీనికి 'కపాలి' అనే టైటిల్, ఫస్ట్‌లుక్‌ను తాజాగా విడుదల చేశారు. పురాణాంశాలతో నిండిన సైకలాజికల్ హారర్ థ్రిల్లర్‌గా ఇది రూపొందుతోంది. ఇక వెంకటేశ్-త్రివిక్రమ్ కాంబినేషన్‌లో రూపొందుతోన్న 'ఆదర్శ కుటుంబం: హౌస్ నెం.47'లోనూ నారా రోహిత్ కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇందులో ఆయన పోలీస్ ఆఫీసర్‌గా కనిపించనున్నారు. ఈ లుక్‌ను కూడా చిత్ర నిర్మాణ సంస్థ హారిక హాసిని క్రియేషన్స్ శనివారం సోషల్‌మీడియా వేదికగా పంచుకుంది.

## హాలీవుడ్ సినిమాలకు దీటుగా 'రామాయణ'

**ప్రపంచ నలుమూలలకు వెళ్తుందని ఇన్‌స్టాలో పోస్ట్**



నితేశ్ తివారీ దర్శకత్వంలో భారీ హంగులతో రూపుదిద్దుకుంటున్న సినిమా 'రామాయణ'. శ్రీరాముడిగా రణ్‌బీర్ కపూర్, సీతగా సాయి పల్లవి, రావణుడిగా యశ్ నటిస్తున్నారు. శుక్రవారం విడుదల కావాల్సిన ఈ సినిమా ట్రైలర్ చివరి నిమిషంలో వాయిదా పడింది. అంతర్జాతీయ స్థాయిలో విడుదల చేయాలని భావించి ట్రైలర్‌ని వాయిదా వేస్తున్నాం. హాలీవుడ్ సినిమాలకు దీటుగా 'రామాయణ' ప్రపంచ నలుమూలలకు వెళ్తుందని పేర్కొంటూ ఇన్‌స్టాలో పోస్ట్ చేశారు నిర్మాత నమిత్ మల్హోత్రా. ఈ సినిమా ప్రచార కార్యక్రమాల్లో భాగంగా అమెరికాలో జరుగుతోన్న శాన్ డియాగో కామిక్-కాన్ 2026 వేడుకల్లో చిత్రబృందం పాల్గొంది.

## అర్థవంతమైన పాత్రలుంటేనే చేస్తా



సినిమాల్లో అవకాశాల కోసం తొందరపడడం లేదని నటి నిధి అగర్వాల్ అన్నారు. 'ఈశ్వరన్', 'భూమి', 'కళగ తలైవన్' తర్వాత తమిళ సినిమా చేయలేదని, సరైన ప్రాజెక్ట్ కోసం ఎదురు చూస్తున్నానని చెప్పారు. మంచి దర్శకులతో అర్థవంతమైన పాత్రలు ఉన్న సినిమాలు చేయాలనుకుంటున్నాను. అలాంటి పాత్రలకు తమిళ ఇండస్ట్రీ సరైన చోటు. నా జీవితంలో దేనికీ నేను తొందరపడను. పెళ్లి విషయంలో కూడా అంతే. మంచి ప్రాజెక్ట్‌లు వస్తే.. సినిమాలు చేస్తాను. 'హరి హర వీరమల్లు, 'ది రాజా సాబ్' సినిమాల్లో స్టార్‌లతో కలిసి పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ప్రస్తుతం తెలుగు, హిందీ సినిమాలతో బిజీగా ఉన్నాను. దీంతో తమిళంలో నటించడం మిస్ అవుతున్నా. నాది చాలా సున్నితమైన మనస్తత్వం. అందుకే భావోద్వేగాలు ఎక్కువగా బయటపెట్టను. వృత్తిపరంగా బాగా కష్టపడతాను. ఇతర విషయాలకొస్తే అత్యంత సోమరిని. ప్రస్తుతం రెండు ప్రాజెక్టుల గురించి చర్చలు జరుగుతున్నాయి. ఇంకా ఫైనల్ చేయలేదని నిధి తెలిపారు. ఇక, ప్రస్తుతం ఆమె 'మిరాయ్' పార్ట్-2, హిందీ సైకలాజికల్ థ్రిల్లర్ 'ది ఇన్‌ఫ్లుయెన్సర్'లో కనిపించనున్నారు.



## శ్రీలంకతో రెండు టెస్ట్‌ల సిరీస్

### రిషభ్ పంత్ రీఎంట్రీ అవకాశం!?

జింబాబ్వే పర్యటన అనంతరం భారత జట్టు శ్రీలంక పర్యటనకు వెళ్లనుంది. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2027లో భాగంగా శ్రీలంకతో రెండు టెస్ట్‌ల సిరీస్ ఆడనుంది. ఆగస్ట్ 15 నుంచి ఈ సిరీస్ ప్రారంభం కానుంది. గతేడాది నవంబర్‌లో సొంతగడ్డపై సౌతాఫ్రికాతో జరిగిన రెండు టెస్ట్‌ల సిరీస్‌లో టీమిండియా 0-2తో క్లీన్ స్వీప్ అయ్యింది. గౌతమ్ గంభీర్ హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత టెస్ట్‌ల్లో టీమిండియా పేలవ ప్రదర్శన కనబరుస్తోంది.ప్రస్తుతం డబ్ల్యూటీసీ పాయింట్స్ టేబుల్‌లో ఐదో స్థానంలో ఉన్న టీమిండియా ఫైనల్ చేరాలంటే తమ తదుపరి 9 టెస్ట్‌ల్లో ఏడు గెలవాలి. శ్రీలంకతో రెండు, న్యూజిలాండ్‌తో రెండు, ఆస్ట్రేలియాతో సొంతగడ్డపై టీమిండియా ఐదు టెస్ట్‌లు ఆడాల్సి ఉంది.శ్రీలంకపై విజయం సాధిస్తేనే టీమిండియా డబ్ల్యూటీసీ ఫైనల్ అవకాశాలు సజీవంగా ఉండనున్నాయి. శ్రీలంకతో టెస్ట్ సిరీస్‌కు ఇంకా జట్టును ప్రకటించలేదు. ఐపీఎల్ 2026 సీజన్ అనంతరం అఫ్గానిస్థాన్‌తో టీమిండియా ఏకైక టెస్ట్ మ్యాచ్ ఆడింది. కానీ ఇది డబ్ల్యూటీసీలో భాగం కాదు. ఈ మ్యాచ్‌కు దూరంగా ఉన్న జస్‌ప్రీత్ బుమ్రా, రవీంద్ర జడేజా శ్రీలంక పర్యటనతో రీఎంట్రీ ఇవ్వనున్నారు. దాంతో గుర్నూర్ బ్రార్, హర్ష్ దూబేలు ఉద్వాసనకు గురవ్వనున్నారు. నితీష్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్ గాయాలతో ఇబ్బంది పడుతుండటం సెలెక్టర్లకు తలనొప్పిగా మారింది. సరైన టీమ్ కాంబినేషన్‌కు ఈ ఇద్దరూ కీలకం. ఒకవేళ నితీష్ రెడ్డి ఈ సిరీస్‌కు దూరమైతే టీమిండియా స్పెషలిస్ట్ బ్యాటర్‌ను తీసుకునే అవకాశం ఉంది. రుతురాజ్ గైక్వాడ్, సర్ఫరాజ్ ఖాన్‌లో ఒకరికి అవకాశం దక్కుతుంది. సుందర్ దూరమైతే హర్ష్ దూబేకు చోటు దక్కుతుంది. జడేజా, మానవ్ సుతార్‌తో పాటు హర్ష్ దూబే స్పిన్ బాధ్యతలు పంచుకుంటారు. ఆఫ్ స్పిన్నర్ కావాలనుకుంటే 33 ఏళ్ల సరాన్ష్ జైన్‌కు అవకాశం దక్కుతుంది. ఇటీవల శ్రీలంక-ఏతో జరిగిన టెస్ట్ సిరీస్‌లో భారత్-ఏ తరఫున సరాన్ష్ జైన్ ఆడాడు.




## టీమిండియా వరుస ఓటములపై బీసీసీఐ సమీక్ష..

టీమిండియా వరుస ఓటములపై సమీక్ష నిర్వహించేందుకు భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) సిద్ధమైనట్లు తెలుస్తోంది. హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌తో పాటు కెప్టెన్ శ్రేయస్ అయ్యర్‌లతో అత్యవసర సమావేశం నిర్వహించి వరుస పరాజయాలకు వివరణ కోరాలనే యోచనలో బీసీసీఐ ఉన్నట్లు సమాచారం. భారత జట్టు పేలవ ప్రదర్శనపై బీసీసీఐ అధికారులు తీవ్ర అసంతృప్తిలో ఉన్నట్లు తెలుస్తోంది.జింబాబ్వేతో జరుగుతున్న టీ20 సిరీస్ ముగిసిన వెంటనే ముంబైలోని బీసీసీఐ ప్రధాన కార్యాలయంలో ఈ ఉన్నత స్థాయి సమావేశం జరగనుంది. ఐర్లాండ్, ఇంగ్లండ్ పర్యటనల్లో భారత్ 6 టీ20లు, రెండు వన్డేల్లో ఓటమిపాలైంది. ఈ ఓటముల వెనుక గల కారణాలను బీసీసీఐ ఆరా తీయనుంది.ఈ సమావేశానికి టీమిండియా టీ20 కెప్టెన్ శ్రేయస్ అయ్యర్‌తో పాటు హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్, వన్డే కెప్టెన్ శుభ్‌మన్ గిల్, తాత్కాలిక కోచ్ వీవీఎస్ లక్ష్మణ్, సెలెక్టర్లు, బీసీసీఐ అధికారులు హాజరు కానున్నారు. 2027 వన్డే ప్రపంచకప్‌ను దృష్టిలో ఉంచుకొని.. విదేశాల్లో భారత జట్టు ప్రదర్శన మెరుగయ్యేందుకు చేపట్టాల్సిన మార్పులు, ఆటగాళ్ల ఎంపిక, వ్యూహాలపై వివరంగా చర్చించనున్నారు. ఈ సమావేశంలో తక్షణ నిర్ణయాలేవి తీసుకోనప్పటికీ గంభీర్, శ్రేయ్యర్ ఇద్దరికీ ఒక వార్నింగ్ ఇచ్చే అవకాశం ఉంది. గంభీర్‌కు 2027 వరకు ఒప్పందం ఉన్నందున అతని పదవికి వచ్చే ముప్పు ఏం లేనప్పటికీ, వన్డే, టీ20 క్రికెట్‌లో జట్టు ఘోర ప్రదర్శన ఒత్తిడిని పెంచుతోంది. టెస్ట్‌ల్లో భారత ప్రదర్శన మరీ నాసిరకంగా తయారైంది. పరిస్థితులు ఇలానే కొనసాగితే 2027 వన్డే ప్రపంచకప్‌లో కూడా భారత్ పేలవ ప్రదర్శన కనబర్చే అవకాశం ఉందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.






## జింబాబ్వే గడ్డపై

# టీమిండియా జోరు

**భారత్? చేతిలో జింబాబ్వేను చిత్తు.. 90 పరుగుల తేడాతో ఘన విజయం**

**2-0తో టీ20 సిరీస్ భారత్ కైవసం.. ఇషాన్, తిలక్ విధ్వంసకర ఇన్నింగ్స్**

జింబాబ్వేతో జరిగిన రెండో టీ20 మ్యాచ్‌లో భారత్ 90 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించింది. 3 మ్యాచ్‌ల సిరీస్‌ను 2-0తో కైవసం చేసుకుంది. 220 పరుగుల లక్ష్యంతో ఛేదనకు దిగిన జింబాబ్వే 17.5 ఓవర్లలో 129 పరుగులకే ఆలౌటైంది. బ్రియాన్ బెన్నెట్ 32, మారుమని 24, ర్యాన్ బర్ల్ 20, బ్రాడ్ ఎవాన్స్ 19 రన్స్ చేశారు.

భారత బౌలర్లలో అభిషేక్ శర్మ 3, ప్రిన్స్ యాదవ్, యశ్ ఠాకూర్ చెరో 2 వికెట్లు తీశారు. రవి బిష్ణోయ్, శివమ్ దూబె, తిలక్ వర్మ తలో వికెట్ తీశారు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 220 పరుగుల భారీ స్కోర్ చేసింది.

ఇషాన్ కిషన్(44 బంతుల్లో 9 ఫోర్లు, 2 సిక్స్‌లతో 81), తిలక్ వర్మ(29 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్స్‌లతో 60 నాటౌట్) విధ్వంసకర హాఫ్ సెంచరీలతో చెలరేగారు. వైభవ్ సూర్యవంశీ(9 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 20) మెరుపులు మెరిపించగా.. శ్రేయస్ అయ్యర్(20 బంతుల్లో 4 ఫోర్లతో 25) పర్వాలేదనిపించాడు. జింబాబ్వే బౌలర్లలో బ్లెస్సింగ్ ముజర్బానీ, రిచర్డ్ నగర్వ, బ్రాడ్ ఇవాన్స్, న్యూమాన్ న్యాముని, బ్రియాన్ బెన్నెట్ తలో వికెట్ తీసారు. అనంతరం జింబాబ్వే 17.5 ఓవర్లలో 129 పరుగులకు కుప్పకూలింది. బ్రియాన్ బెన్నెట్(19 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్స్‌లతో 32), ర్యాన్ బర్ల్(18 బంతుల్లో 2 ఫోర్లతో 20), మరుమని(19 బంతుల్లో ఫోర్, సిక్స్‌తో 24) టాప్ స్కోరర్లుగా నిలిచారు. భారత బౌలర్లలో అభిషేక్ శర్మ(3/17) మూడు వికెట్లు తీయగా.. యశ్ ఠాకూర్(2/30), ప్రిన్స్ యాదవ్(2/10) రెండేసి వికెట్లు పడగొట్టారు. రవి బిష్ణోయ్, శివమ్ దూబే, తిలక్ వర్మ తలో వికెట్ తీసారు.ముందుగా బౌలింగ్‌లో తేలిపోయిన జింబాబ్వే ఆ తర్వాత బ్యాటింగ్‌లోనూ చేతులెత్తేసింది. భారత



అరంగేట్ర పేసర్ యశ్ ఠాకూర్, ప్రిన్స్ యాదవ్ నిప్పులు చెరగడంతో కనీస పోటీ ఇవ్వలేకపోయింది. చివరకు భారత పార్ట్ టైమ్ బౌలర్లు తిలక్ వర్మ, అభిషేక్ శర్మలను ఆడలేక వికెట్లు పారేసుకుంది. భారీ స్కోర్‌ను ఛేదించాలనే ఒత్తిడో ఏమో కానీ.. జింబాబ్వే బ్యాటర్లు ఎవరూ క్రీజులో నిలదొక్కుకునే ప్రయత్నం చేయలేదు. కెప్టెన్‌గా శ్రేయస్ అయ్యర్‌కు ఇదే తొలి విజయం కావడం గమనార్హం. ఇరు జట్ల మధ్య ఆఖరి టీ20 ఆదివారం హరారే వేదికగా జరగనుంది.

## కామన్వెల్త్ గేమ్స్‌పై సైనా నెహ్వాల్ అసంతృప్తి

కామన్వెల్త్ గేమ్స్ నుంచి బ్యాడ్మింటన్ క్రీడను తొలగించడంపై భారత బ్యాడ్మింటన్ దిగ్గజం, లండన్ ఒలింపిక్స్ కాంస్య పతక విజేత సైనా నెహ్వాల్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అదే సమయంలో పి.వి. సింధు మళ్లీ పాత ఫామ్‌ను అందుకోవడంపై హర్షం వ్యక్తం చేస్తూనే, భారత బ్యాడ్మింటిన్ భవిష్యత్తు కోసం మరింత మంది యువ ఆటగాళ్లు వెలుగులోకి రావాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. 'న్యూస్18 రైజింగ్ భారత్ ఇండియా సమ్మిట్ (సౌత్ ఎడిషన్)' వేదికగా సైనా నెహ్వాల్



ఈ వ్యాఖ్యలు చేశారు. కామన్వెల్త్ క్రీడల నుంచి ప్రధాన ఆటలను తీసివేయడంపై సైనా మాట్లాడుతూ: "బ్యాడ్మింటన్, హాకీ, షూటింగ్ వంటి క్రీడల్లో కామన్వెల్త్ గేమ్స్‌లో మనం ఎన్నో స్వర్ణ పతకాలు సాధించాం. ఈసారి ఆ క్రీడలు అక్కడ లేకపోవడం చాలా ఆశ్చర్యంగా ఉంది. 2006 నుండి 2022 వరకు జరిగిన ప్రతి కామన్వెల్త్ క్రీడల్లోనూ మేము పాల్గొన్నాం. ప్రస్తుతం ఆయా ఆటల ప్లేయర్లు ఎలా భావిస్తున్నారో ఊహించుకుంటే బాధగా ఉంది. 2030లో భారత్ మళ్లీ కామన్వెల్త్ గేమ్స్‌కు ఆతిథ్యం ఇవ్వబోతోంది. అప్పుడు ఈ ఈవెంట్లు మళ్లీ వస్తాయని నమ్ముతున్నాను. కానీ, అంతటి పెద్ద క్రీడలను ఇప్పుడు ఎలా తొలగిస్తారో నాకు అర్థం కావడం లేదు. ఇది తీవ్రంగా నిరాశపరిచే అంశం." అని వ్యాఖ్యానించారు.




## కోల్‌కతాకు బ్రెజిల్ ఫుట్‌బాల్ టీమ్..

ఇండియన్ ఫుట్‌బాల్ లవర్స్ కి బిగ్ సర్ ప్రైజ్ లభించబోతోంది. ఫైవ్-టైమ్ ఫిఫా వరల్డ్ కప్ ఛాంపియన్ బ్రెజిల్ ఫుట్‌బాల్ టీమ్ ఇండియాలో ఇంటర్నేషనల్ ఫ్రెండ్లీ మ్యాచ్ ఆడేలా బ్రెజిలియన్ ఫుట్‌బాల్ కాన్ఫెడరేషన్ అడ్వాన్స్ టాక్స్ జరుపుతోంది. తాజా రిపోర్ట్ ప్రకారం, 2026 ఫిఫా వరల్డ్ కప్ టైమ్‌లో కోల్‌కతా ఫ్యాన్స్ ప్రదర్శించిన మైండ్ బ్లోయింగ్ లవ్ చూసి బ్రెజిల్ ఆఫీషియల్స్ షాక్ అయ్యారు. ఈ మ్యాజిక్ కు ఫిదా వాళ్లు అక్టోబర్ మంత్ బిగినింగ్ లో ఉండే ఫిఫా "సూపర్ ఇంటర్నేషనల్ విండో" లో కోల్‌కతా వేదికగా ఫ్రెండ్లీ మ్యాచ్ ఆడించడానికి ప్లాన్ చేస్తున్నారు. ప్రెజెంట్ ఆపోనెంట్ టీమ్ ను ఫైనలైజ్ చేయాల్సి ఉంది. బ్రెజిల్ ఆల్రెడీ ఆస్ట్రేలియాలో సెప్టెంబర్ 25న టౌన్స్‌విల్లె, సెప్టెంబర్ 29న బ్రిస్బేన్ వేదికలుగా ఆస్ట్రేలియా టీమ్‌తో రెండు మ్యాచులు ఆడటానికి కన్ఫర్మ్ చేసుకుంది. ఈ ఆస్ట్రేలియా టూర్ తర్వాత థర్డ్ లెగ్ లో భాగంగా బ్రెజిల్ కోల్‌కతా కు రానుంది. బంగ్లాదేశ్, సింగపూర్, ఖతార్ లాంటి కంట్రీస్ కూడా బ్రెజిల్ మ్యాచ్ హోస్ట్ చేయడానికి ట్రై చేసినప్పటికీ, ఇండియన్ ఆర్గనైజర్లతో జరిపిన డిస్కషన్స్ పాజిటివ్ గా ముందుకు సాగాయి. న్యూ సూపర్ ఫిఫా విండో ఫార్మాట్ లో పొడిగించిన 16 రోజుల పీరియడ్ లో నేషనల్ టీమ్స్ ఫోర్ మ్యాచులు ఆడుకునే ఛాన్స్ ఉంది. ఒకవేళ ఈ మ్యాచ్ కన్ఫర్మ్ అయితే కోల్‌కతా ఫుట్‌బాల్ హిస్టరీలో మరో గోల్డెన్ పేజీ యాడ్ అవ్వనుంది. 1977 సెప్టెంబర్ లో బ్రెజిల్ ఫుట్‌బాల్ లెజెండ్ పీలే, న్యూయార్క్ కాస్మోస్ టీమ్ తరఫున వచ్చి ఈడెన్ గార్డెన్స్ లో మోహన్ బగాన్ తో మ్యాచ్ ఆడి సంచలనం సృష్టించాడు. ఆ చారిత్రాత్మక మూమెంట్ తర్వాత మళ్లీ బ్రెజిల్ నేషనల్ టీమ్ ఇండియన్ సాయిల్ పై అడుగుపెట్టడం బిగ్గెస్ట్ ఈవెంట్ గా మారనుంది. ఇండియా ఫుట్‌బాల్ క్యాపిటల్ గా పాపులర్ అయిన కోల్‌కతాలో వరల్డ్ కప్ టైమ్ లో విపరీతమైన బ్రెజిల్ క్రేజ్ కనిపించింది. నార్త్ కోల్‌కతా వీధుల్లో నేమార్, వినిసియస్ జూనియర్ పెద్ద కటౌట్లు, వాల్ పెయింటింగ్స్ తో సిటీ అంతా బ్రెజిల్ యెల్లో, గ్రీన్ కలర్లలో మారిపోయింది. ఈ లవ్ కి ఫిదా అయ్యే బ్రెజిల్ టీమ్ కోల్‌కతా రావడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని తెలుస్తోంది.

ఈవార్తలు
# ప్రజావాణి
www.evarthalu.com
నేటి ఈవార్తలు
ఆదివారం 26-7-2026, జగిత్యాల



నేటి ఈవార్తలు | సంపాదకీయం | Editorial

# కాక్రోచ్ ఉద్యమాన్ని హైజాక్ చేసే యత్నాలు

విద్యార్థుల ఉద్యమాన్ని హైజాక్ చేసేందుకు కాంగ్రెస్, ఆప్ పార్టీలు నానా తంటాలు పడుతున్నాయి. తమ కంట్రోల్‌లో తీసుకునేందుకు రాహుల్ నానా యాతన పడుతున్నారు. తానే ముందుండి ఇదంతా నడిపిస్తున్న ట్లుగా వ్యవహరించారు. ప్రధాని మోడీ నివాసం ముందు ఆకస్మిక ధర్నాకు దిగడం, రాష్ట్రాల్లో మద్దతుగా కాంగ్రెస్ ఆందోళనలకు దిగడం చూస్తుంటే కాంగ్రెస్ రాజకీయ లబ్ధి పొందేందుకు ఎత్తులు వేస్తోందని అర్థం అవుతోంది. అభిజిత్ దీప్కే వెనకాల కాంగ్రెస్ ఉందా లేదా అన్నది తెలియదు. ఒకవేళ ఉంటే విద్యార్థులు వెంటనే కాంగ్రెస్‌ను పక్కన పెట్టాలి. ఎందుకంటే విద్యార్థుల ఉద్యమం పక్కదారి పట్టే అవకాశం ఉంది. విద్యార్థులు ఉద్యమించడం ద్వారా ఒక్క నీట్ సమస్య కాకుండా అనేక సమస్యలు, ముఖ్యంగా దేశం ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడే ఛాన్స్ ఉంటుంది. కాంగ్రెస్‌ను దగ్గరకు రానీయనంతవరకు అభిజిత్ దీప్కే ఉద్యమానికి ఢోకా ఉండదు. ఎందుకంటే నీట్ పేపర్ లీక్ వ్యవహారంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని సీజేపీ డిమాండ్ చేస్తోంది. యువత కూడా జంతర్ మంతర్ వద్ద జరిగే నిరసనకు రావడంలో నిజాయితీ ఉంది. సోమవారం పార్లమెంట్ మార్చ్ సందర్భంగా పోలీసులు, నిరసనకారులకు మధ్య హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నాయి. ఈ ఘర్షణల్లో రెండు వర్గాలు గాయపడ్డాయి. ఈ ఉద్యమంలో ప్రధాన ఎజెండా పేపర్ లీకుల నుంచి విషయం తప్పుదారి పడుతున్నట్లు కనిపిస్తోంది. ఉద్యమంలో యువత పాల్గొంటున్నప్పటికీ, వారితో పాటు కొన్ని మత శక్తులు కూడా ప్రవేశించాయని స్పష్టంగా తెలుస్తోంది. ముఖ్యంగా జంతర్ మంతర్ వద్ద అసలైన ఎజెండా పక్కకు పోయి రామమందిరం, హిందూ దేవతల్ని తిట్టడం, జర్నలిస్టులపై దాడులు, భారత సైన్యంపై విద్వేష వ్యాఖ్యలు, జిహాద్ నినాదాలు వినిపించడం ఆందోళన కలిగిస్తోంది. కొన్ని శక్తులు ఈ ఉద్యమాన్ని హైజాక్ చేసేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఈ క్రమంలో విద్యార్థి ఉద్యమం మత ఉద్యమంగా మారుతుందా అనే అనుమానాలు కలుగుతున్నాయి. మరోవైపు, నిహాంగ్ సిక్కులు కత్తులు, కిర్పాన్లు, ఈటెలతో కనిపించడం మరింత వివాదాస్పదమైంది. వీటిని ఊపుతూ ప్రదర్శనలు చేయడంపై ప్రజల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతు న్నాయి. పలువురు మేధావులు కూడా ఈ పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సరైన సమన్వయం లేకపోతే ప్రశాంతమైన ఉద్యమం బయటి శక్తుల ప్రయోజనాలకు ఉపయోగించే ప్రమాదం ఉ ందని అభిప్రాయపడుతున్నారు. బుధవారం రాత్రి యూట్యూబర్లపై దాడి, నిరసనకారులు-నిహాంగ్ సిక్కులకు మధ్య ఘర్షణకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. పెద్ద సంఖ్యలో ప్రజలు చేరుతుండటం మహిళల భద్రతకు ప్రమాదంగా మారింది. ఒక యువతిపై లైంగిక వేధింపులకు ప్రయత్నిస్తున్న వీడియో బయటకు రావడం మరింత ఆందోళనకు గురిచేసింది. పేపర్ లీక్ అంశాలతో పాటు మతం, ప్రాంతీయ ఉద్యమాలు, రాజకీయ అంశాలు ప్రస్తావనకు వస్తుండటం చూస్తే ఉద్యమం అసలు లక్ష్యం బలహీనపడుతుందా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారంపై గత కొద్ది రోజులుగా జంతర్‌మంతర్ దగ్గర విద్యార్థులు ఆందోళనలు కొనసాగిస్తున్నారు. చలో పార్లమెంట్ ముట్టడి సందర్భంగా విద్యార్థులపై పోలీసులు అమానుషంగా లాఠీఛార్జ్ నిర్వహించారు. దీంతో చాలా మంది బాలికలకు తీవ్ర గాయాలయ్యాయి. పలువురి పరిస్థితి విషమంగా కూడా మారింది. ఇందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో విస్తృతంగా వైరల్ అయ్యాయి. దీంతో దేశ వ్యాప్తంగా పెద్ద ఎత్తున విద్యార్థులకు మద్దతు లభించింది. సినీ, క్రికెటర్లు, విపక్ష రాజకీయ నాయకుల నుంచి సంపూర్ణ మద్దతు లభించింది. ఈ క్రమంలో తాజాగా జంతర్‌మంతర్ దగ్గర కిలోమీటర్ దూరంలో ఇంటర్నెట్, మొబైల్ సేవలు నిలిచిపోయాయి. విద్యుత్ సరఫరాకు కూడా తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. మరోవైపు రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో విపక్ష ఎంపీలు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఆత్మహత్య చేసుకున్న విద్యార్థులకు సంతాపంగా గాంధీ స్మృతి వనం దగ్గర నివాళులర్పించారు. విద్యార్థులకు ఇండియా కూటమి అండగా ఉంటుందని రాహుల్ గాంధీ ప్రకటించారు. ఇదంతా కూడా కాంగ్రెస్ ఉద్యమాన్ని తన గుప్పిట్లోకి తీసుకుని పోయే యత్నంగా గోచరిస్తున్నది. గత రెండు నెలలుగా పెద్దగా పట్టించుకోని కాంగ్రెస్ అకస్మాత్తుగా ఇప్పుడు ముందువరసలోకి రావడానికి యత్నిస్తోంది. బిజెపి కూడా ఇంతకాలం తాత్సారం చేస్తూ వచ్చింది.

పరీక్షలో అక్రమాల ఆరోపణలు, పేపర్ లీక్ వివాదం నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కీలక పరిపాలనా మార్పులు చేపట్టింది. ఉన్నత విద్యాశాఖ కార్యదర్శిగా ఉ న్న వినీత్ జోషిని ఆ పదవి నుంచి తప్పిస్తూ, ఆయన స్థానంలో నరేశ్ పాల్ గంగ్వార్ ను నియమించింది. ఈ మేరకు గురువారం అర్ధరాత్రి కేంద్ర ప్రభుత్వం అధికారిక నోటిఫికేషన్ విడుదల చేసింది. రాజస్థాన్ విశ్వవిద్యాలయం నుంచి ఎకనామిక్స్‌లో మాస్టర్స్ డిగ్రీ పొందిన గంగ్వార్, కేంద్రంతో పాటు రాజస్థాన్ ప్రభుత్వంలో కూడా పలు కీలక బాధ్యతలు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వంలో ప్రిన్సిపల్ సెక్రటరీగా కూడా సేవలందించారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, పేపర్ లీక్‌కు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సజిపి ప్రధాన డిమాండ్‌గా పెట్టుకుంది. కానీ కేంద్రం ఈ డిమాండ్‌ను పక్కన పెట్టింది. ప్రముఖ సామాజిక కార్యకర్త సోనం వాంగ్‌చుక్ ఈ నిరసనలో పాల్గొని నిరవధిక నిరాహార దీక్ష ప్రారంభించారు. దీంతో ఉద్యమం మరింత ఉ ధృతమైంది. జూలై 20న 'చలో పార్లమెంట్' కార్యక్రమానికి పిలుపునివ్వగా, నిరసనకారులు, ఢిల్లీ పోలీసుల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ పరిణామాల అనంతరం కేంద్ర ప్రభుత్వం పలుమార్లు సిజిపి ప్రతినిధులను చర్చలకు ఆహ్వానించింది. అయితే, కేంద్ర మంత్రులే జంతర్ మంతర్ లేదా నిరసన ప్రాంతానికి సమీపంలోని వేదికకు రావాలని కాక్రోచ్ పార్టీ స్పష్టం చేసింది. విద్యార్థుల ఆందోళనల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం వరుస చర్యలు తీసుకుంటుండగా, రానున్న రోజుల్లో ఈ అంశంపై మరిన్ని కీలక నిర్ణయాలు వెలువడే అవకాశం ఉంది. ఈ క్రమంలో ఉద్యమం పక్కదాని పట్టకుండా, రాజకీయ పార్టీల ప్రమేయం లేకుండా చూసుకోవాల్సన బాధ్యత అభిజిత్ దీప్కేతో పాటు, ఆయన అనుచరులపై ఉంది.




**“మాతృదేవోభవ, పితృదేవోభవ” అంటున్నది హిందూ సమాజం. అమ్మ లేనిదే జన్మ లేదు. నాన్న లేనిదే లోక జ్ఞానం కలగదు. అమ్మ బుడిబుడి అడుగులు వేయిస్తే, నాన్న బిడ్డ చేయి పట్టి లోకాన్ని పరిచయం చేస్తాడు. అమ్మ నాన్నలే ఆది దేవతలు. శిశువుకు తొలి గురువు అమ్మ అయితే 2వ గురువుగా నాన్న నిలుస్తాడు. పిల్లల్ని కనడానికి ముందు నుంచే అమ్మ నాన్నలు సంతాన వృద్ధి కోసం తమ జీవితాలను అంకితం చేస్తారు. గర్భం దాల్చిన అమ్మ నవ మాసాలు కడుపులో బిడ్డను మోసి, పోషించి, ప్రసవ వేదనను అనుభవించి, బిడ్డను కని, తను పునర్జన్మను పొంది మురిసి పోతుంది. శిశు దశ నుంచి పెరిగే ప్రతి క్షణం నాన్న పాత్రతో పాటు త్యాగం అనన్యసామాన్యంగా ఉంటుంది.**

అమ్మనాన్నలకు పిల్లలే ప్రపంచం, వారి అభివృద్ధే ఆనందం, వారి నవ్వులే తమ అంతిమ లక్ష్యం అని మనకు తెలుసు. తల్లితండ్రులు అయ్యే వరకు అమ్మ నాన్నల పాత్ర మనకు పూర్తిగా అవగతం కాదు. నాన్న తొడిగింది అంగీ మాత్రమే కాదు, అదో కనిపించని రక్షణ కవచం. చేయి పట్టి నడక, నడత నేర్పిన నాన్న ప్రపంచాన్ని పరిచయం చేసిన జ్ఞాని. చంటివాడిని ముద్దుగా పైకి ఎగరేసిన నాన్న, తన కన్నా ఎత్తు ఎదగాలని ధైర్యం నూరి పోస్తాడు. మన కణ కణంలో నాన్న కదులుతూ ఉంటాడు. మన ప్రతి చర్య వెనుక నాన్న వేసిన పునాది కనిపిస్తుంది. నేటి డిజిటల్ యుగంలో పిల్లలకు, తల్లితండ్రులకు మధ్య ఏవో తెలియని తెరలు అడ్డుపడుతున్నాయి. తల్లితండ్రులు పిల్లలతో గడపడానికి విలువైన సమయమే సన్నపూసైంది. తల్లిదండ్రుల ప్రాధాన్యాన్ని గ్రహించి, వారితో జీవితకాలం చేతిలో చేయి వేసి నడవడం, పిల్లలతో తల్లిదండ్రుల సంబంధాలు బలపడడం, జీవిత చరమాంకంలో తల్లితండ్రులకు ఆసరాగా ఊతకర్ర వలె నిలవడం అనే లక్ష్యాలను దృష్టిలో పెట్టుకొని నాటి అమెరికా అధ్యక్షుడు బిల్ క్లింటన్ తీసుకున్న నిర్ణయం మేరకు ప్రతి ఏట నాలుగవ ఆదివారం, అనగా 26 జూలై 2026 రోజున “నేషనల్ పేరెంట్స్ డే” లేదా “జాతీయ తల్లితండ్రుల దినోత్సవం” పాటించడం 1995 నుంచి ఆనవాయితీగా మారింది. తల్లితండ్రులు పంచే బేషరతు ప్రేమ, పెంపకంలో చూపే ప్రత్యేక శ్రద్ధ, పిల్లల ఎదుగుదలలో చూపే అలుపెరుగని తపనలకు ప్రత్యామ్నాయం లేదు. పిల్లలు ఎదిగిన తర్వాత తమ తల్లితండ్రులను అక్కున చేర్చుకొని, ఊత కర్రగా మారి, వారి ఆయురారోగ్యాలకు మనస్ఫూర్తిగా దోహదపడాలి, అమ్మానాన్నల రుణం కొంతైనా తీర్చుకునే ప్రయత్నాలు చేయాలి.

**బంధం పరమ పవిత్రం:**

తల్లి ప్రత్యక్ష పేగు బంధం పరమ పవిత్రం. తండ్రి తెర వెనుక త్యాగాలు పిల్లల ఎదుగుదలకు మూల స్థంభాలు. జాతీయ తల్లిదండ్రుల దినోత్సవం రోజున తమ జన్మ ప్రదాతలను తగు రీతిలో దైవ సమానంగా సన్మానించుకోవాలి. కుటుంబ పెద్దలుగా తల్లితండ్రులు తమ పిల్లలకు జీవితకాలం పాటు రక్షణ గొడుగులు. కుటుంబానికి ఇల్లు తండ్రి అయితే ఆ ఇంటి దర్వాజకు ఆకు పచ్చ తోరణం, గడపకు పసుపు పారాణి లాంటి శు భం అమ్మ అవుతుంది. 2026 జాతీయ తల్లితండ్రుల దినం వేదికగా ఎదిగిన పిల్లలకు తల్లితండ్రులను చూసుకునే బాధ్యతలను వివరించడం జరగాలి. తల్లితండ్రులు పిల్లలకు భావోద్వేగ మద్దతు, అవసర పోషణను అందించడం, ఉజ్వల భవితకు బాటలు వేయడం, లోక జ్ఞానాన్ని అందించడం, సంస్కారాలను నూరి పోయడం, క్రమశిక్షణ కల్పించగలగడం లాంటి ప్రధాన అంశాలపై దృష్టి పెడతారు. వృద్ధ తల్లిదండ్రులు పిల్లల నుండి ఆప్యాయతను మాత్రమే కోరుకుంటారని నేటి యువత తెలుసుకోవాలి.

పిల్లల శారీరక, మానసిక, సామాజిక, భావోద్వేగ, ఆధ్యాత్మిక అభివృద్ధికి అమ్మానాన్నలు హద్దులు లేని మద్దతు ఇస్తారు. పిల్లల కనీస అవసరాలను తీర్చడం, విద్యాబుద్ధులు నేర్పించడం, సంరక్షణ బాధ్యతలు తీసుకోవడం, నైతిక శిక్షణను ఇవ్వడం, ప్రోత్సాహ స్ఫూర్తిని అందించడం, వివిధ సమయాల్లో అవసర సహాయం చేయడం, అవ్యాజమైన ప్రేమ – అనంతమైన ఆప్యాయతలను పంచడం, మానవ సంబంధాలను ఏర్పరచడం లాంటి గురుతర బాధ్యతలను తల్లిదండ్రులు స్వచ్ఛందంగా, తమ జీవిత ఏకైక లక్ష్యంగా తీసుకుంటారు. అలాంటి అమ్మానాన్నలను ఎదిగిన పిల్లలు చక్కగా, గౌరవంగా, భాధ్యతగా, ఆప్యాయంగా చూసుకోవడం, వారి త్యాగాలకు ధీటుగా పిల్లలు తిరిగి రుణం తీర్చుకోవడం కనీస కర్తవ్యం అని తెలుసుకొని మసలు కోవాలి. అమ్మానాన్నలను ఆది దేవతలుగా భావించాలి, వారి రుణాన్ని కొంతైనా తీర్చుకునే విశ్వ ప్రయత్నం చేయాలి.

**“హాపీ నేషనల్ పేరెంట్స్ డే” !**

# దుమ్మేధ జాతకం



“దుమ్మేధ” అంటే దుర్బుద్ధి గలవాడు, అవివేకి, లేదా మూర్ఖుడు.

ఈ జాతకం అవివేకం, కోపం, తొందరపాటు నిర్ణయాలు ఎంతటి నష్టానికి దారితీస్తాయో బోధిస్తుంది.

పూర్వం వారణాసి రాజ్యాన్ని మహాశీలవుడు అనే ధర్మపరుడైన రాజు పాలించేవాడు.

అతను: దానధర్మాలు చేసేవాడు,
ప్రజలను తన పిల్లలలా చూసుకునేవాడు,
ఎవరికీ అన్యాయం చేసేవాడు కాదు.

దుష్ట మంత్రి రాజుకు ఒక మంత్రి ఉ ండేవాడు. అతడు రాజమందిరంలో తీవ్రమైన తప్పు చేశాడు. రాజు అతనికి మరణశిక్ష వేయకుండా, “ఇకపై ఇలాంటి పని చేయకు” అని చెప్పి దేశం నుండి బహిష్కరణ చేశాడు.

ఆ మంత్రి కోసల రాజు వద్దకు వెళ్లి ఇలా చెప్పాడు:“మహాశీలవుడు బలహీనుడు. అతని రాజ్యాన్ని సులభంగా గెలుచుకోవచ్చు.”

అని కోసల రాజును యుద్ధానికి ప్రేరేపించాడు.

కోసల రాజు సైన్యంతో దండెత్తి వచ్చినప్పుడు, మహాశీలవుని సైనికులు యుద్ధానికి సిద్ధమయ్యారు. కానీ మహాశీలవుడు ఇలా అన్నాడు: “నా కోసం వేలాది మంది చనిపోవడం నేను కోరను.” అని యుద్ధం చేయనివ్వలేదు. కోసల రాజు మహాశీలవుడిని, అతని మంత్రులను బంధించి శ్మశానంలో మెడ వరకు మట్టిలో పాతిపెట్టాడు.

రాత్రి నక్కలు అక్కడికి వచ్చాయి. ఒక నక్క దగ్గరకు రాగానే మహాశీలవుడు దాన్ని పట్టుకున్నాడు. నక్క తప్పించుకునే ప్రయత్నంలో మట్టిని సడలించింది. అలా రాజు బయటపడి, తనతో పాటు మంత్రులను కూడా విడిపించాడు.

అక్కడ ఇద్దరు యక్షులు ఒక జంతువును ఎలా పంచుకోవాలో తగువులాడుతున్నారు. వారు మహాశీలవుడిని న్యాయం చెప్పమని కోరారు.

రాజు వారికి జీవ హింస చేయకూడదని బౌ ద్ధ ధమ్మం వివరంగా చెప్పాడు. సంతోషించిన యక్షులు అతని గురించి తెలుసుకున్నారు.”మహారాజా! మీరు నిజంగా ధర్మపరులు. మీకు ఇంకేమైనా సేవ చేయమంటారా?”అప్పుడు మహాశీలవుడు ఇలా కోరాడు:

“నన్ను కోసల రాజు నిద్రిస్తున్న రాజమందిరానికి చేర్చండి. అలాగే నా మంత్రులను వారి వారి ఇళ్లకు చేర్చండి.”

యక్షుల సహాయంతో మహాశీలవుడు బయటపడి, రాత్రివేళ కోసల రాజు పడకగదికి చేరుకున్నాడు.ఆ సమయంలో కోసల రాజు గాఢనిద్రలో ఉన్నాడు.

మహాశీలవుని చేతిలో ఖడ్గం ఉంది.

అతను అనుకుంటే ఒక్క దెబ్బతో కోసల రాజును చంపేయగలిగేవాడు. కానీ చంపలేదు.

కోసల రాజు అడిగాడు:

“నీ చేతిలో ఖడ్గం ఉంది. నన్ను ఎందుకు చంపలేదు?”

అప్పుడు మహాశీలవుడు ఇలా సమాధానం ఇచ్చాడు:

“శత్రువును చంపడం విజయం కాదు. కోపాన్ని జయించడం, క్షమించడం నిజమైన విజయం. నేను ధర్మాన్ని విడిచిపెట్టను.”

“ప్రజ్ఞ మనిషిని రక్షిస్తుంది; అవివేకం మనిషినే శత్రువుగా మారుస్తుంది.”

ఈ జాతకం బోధించే సందేశాలు “శత్రువును చంపడం విజయం కాదు. కోపాన్ని జయించడం, క్షమించడం నిజమైన విజయం.”

శీలాన్ని ఎప్పుడూ విడిచిపెట్టకూడదు. ప్రతీకారం కంటే క్షమ గొప్పది. కష్టకాలంలో కూడా ఆశ కోల్పోవద్దు. ధర్మం చివరకు మనలను రక్షిస్తుంది. దయ, న్యాయం, సహనం చివరికి విజయాన్ని అందిస్తాయి. సబ్బే సత్త సుఖి హోంతు

**రచయితలకు ఆహ్వానం!**

సమాజాన్ని మేల్కొల్పుదామా..
యువతకు మార్గం చూపుదామా..
విద్యార్థులకు మార్గదర్శనం చేద్దామా..
న్యాయ, వైద్య సలహాలు చెబుదామా..
వ్యాపార మెలకువలు నేర్పుదామా..
మీ జ్ఞానాన్ని పంచే ఆలోచనతో ఉన్నారా..

అయితే, మీ రచనలకు పదును పెట్టండి..
మీ అభిప్రాయాలను రాతగా మార్చండి..
'ప్రజావాణి' వేదికగా ప్రజలకు దగ్గరవ్వండి..
నేటి 'ఈవార్తలు' పత్రికతో మమేకమవ్వండి..
కథలు, కవితలు, వ్యాసాలు ఏవైనా..
మీ సొంత సమాచారం.. మీ బైలైన్‌తో..!



పంపాల్సిన చిరునామా:
మెయిల్: contact@evarthalu.com
వాట్సాప్ నంబర్: 9440455811

This newspaper is Owned and Published by **BOMMAKANTI SHRAVAN KUMAR** from H.No.4-36, Balwanthapoor, Mallial, Jagitial District, Telangana, 505452, Phone Number: 9440455811. Edited by **BOMMAKANTI SHRAVAN KUMAR** and Printed by M/s Kakatiya Printers at #2-24-96/9, Near Sri Krishna Pharma, Laxminarayana Nagar, Ida Uppal, Medchal Malkajgiri District, Telangana, 500039. PRGI REGD No.: TGTEL/25/A1385 . Corporate Office: #1-5-431/20/4, GS Pride, Plot No.4, Jonnabanda, Old Alwal, Medchal Malkajgiri District, Telangana, 500010. Landline: 040-35673004.